అక్షరమే ఆయుధంగా
అవినీతిని ఎండకడుతూ..
ప్రభుత్వానికి, ప్రజలకు
మధ్యన వారధిగా,
సారధిగా కొనసాగుతూ 30 వసంతాలు
జరుపుకుంటున్న ఈ శుభతరుణంలో
జాతీయ తెలుగు దినపత్రిక వార్త పత్రికకు ఇవే
మా హార్థిక శుభాకాంక్షలు

ఖానాపురం మండల ప్రజలు





# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 30, మే 2026 | 16 పేజీలు


## ముక్తీశ్వరునికి ప్రత్యేక పూజలు

కాళేశ్వరంలో శారదా పీఠాధిపతుల పుణ్యస్నానాలు

16లో




పదవి కాదు.. సేవే లక్ష్యంగా ముందుకు వెళ్తూ క్రమశిక్షణ, కమిట్‌మెంట్, కేర్ ఈ మూడింటికి ప్రతిరూపంగా ప్రజాపాలనకు కొత్త అర్థం చెబుతూ
ప్రజల నమ్మకాన్ని పరిపాలనగా మార్చిన
శ్రీ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గారికి హృదయ పూర్వక
జన్మదిన శుభాకాంక్షలు..



Happy Birthday Sridhar Sir

శ్రీ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గారు
రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ
మంత్రివర్యులు మంథని అసెంబ్లీ నియోజకవర్గం

గడవేని పవిత్ర దేవేందర్ యాదవ్
సర్పంచ్, మేడిపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా

బాల్నే జగదీశ్వర్‌రెడ్డి
చిదినేపల్లి సర్పంచ్, కాటారం మండలం
జయశంకర్ భూపాలపల్లి జిల్లా

కర్కా ఉమాశంకర్
ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు
కాటారం మండలం



ప్రకృతి మాత పుత్రిక... ప్రజాస్వామ్య చిత్రీక అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండకడుతూ..
ప్రభుత్వానికి, ప్రజలకు మధ్యన వారధిగా, సారధిగా కొనసాగుతూ 30 వసంతాలు
జరుపుకుంటున్న ఈ శుభతరుణంలో జాతీయ తెలుగు దినపత్రిక వార్త పత్రికకు
ప్రజల పక్షాన ఇవే మా హార్థిక శుభాకాంక్షలు



బానోత్ భద్రు నాయక్
ఎంపీడీఓ, మంగపేట

చెన్నా రంజిత్ కుమార్
పంచాయతీ కార్యదర్శి, కమలాపురం

గగ్గూరి ప్రవీణ్‌కుమార్
పంచాయతీ కార్యదర్శి, మంగపేట

చెర్ప సాగర్ పంచాయతీ కార్యదర్శి, రాజుపేట

ఈసం శారద
పంచాయతీ కార్యదర్శి, బోరు నరసాపురం

దబ్బగట్ల మనోజ్ కుమార్
పంచాయతీ కార్యదర్శి, చంచుపల్లి

గొంది రంజిత్
పంచాయతీ కార్యదర్శి, రమణక్కపేట

మొగిలిపల్లి ఉపేంద్ర
పంచాయతీ కార్యదర్శి, సంగంపల్లి

బట్ట సాంబమూర్తి
పంచాయతీ కార్యదర్శి, తిమ్మంపేట

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

**-ఎమ్మెల్యే మురళినాయక్**

**మహబూబాబాద్ టౌన్,మే29,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ పంపిణీ చేశారు. మహబూబాబాద్ మండల కేంద్రానికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ 122 చెక్కులు, సీఎం సహాయనిధి 44చెక్కులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు జ్యోతి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## కాచనపల్లి అమరవీరులకు నివాళులు

**గార్ల,మే29,ప్రభాతవార్త:**




కాచనపల్లి అమరవీరుల 35వ వర్ధంతి సందర్భంగా మండలంలోని మద్దివంచ గ్రామంలో సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో వారు చేసిన త్యాగాల ద్వారా లక్షలాది ఎకరాల భూమిని కష్టజీవులకు సాధించిపెట్టారన్నారు. అమరవీరుల ఆశయ సాధన కొరకు కదం తొక్కుదామని కష్టజీవుల రాజ్యం కొరకు ఐక్యంగా పోరాడుదామన్నారు. గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో వందలాదిమంది తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించి కష్టజీవుల రాజ్యంకై యుద్ధాన్ని నేర్పిన అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కె.బాబురావు, మల్లేశం, శ్రీరాములు, వెంకన్న, చల్ల మల్లేశం, రోశయ్య, రాంబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విధ్వంసానికి పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వం

**గార్ల,మే29,ప్రభాతవార్త:**




దేశంలో బీజేపీ పాలిత కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ విధ్వంసానికి పూనుకుంటుందని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జి.సక్రు మండిపడ్డారు. శుక్రవారం మండల పరిధిలోని గోపాలపురం, సిరిపురం, మర్రిగూడ ప్రాంతాలలో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో సంయుక్త కిసాన్ మోర్చ జాతీయ కమిటీ పిలుపుమేరకు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. 14రకాల కరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలను పెంచడానికి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలో వచ్చాక వాటిని తుంగలో తొక్కారన్నారు. విత్తనాలు, రసాయన ఎరువులు, పురుగు మందులు, కూలీల వేతనాలు, డీజిల్, విద్యుత్, సాగునీరు తదితర ఉత్పత్తి కారకాల ధరలు ఆకాశానంటుతున్నా ఎంఎస్‌పి ఎ2+ఎఫ్ఎల్ ప్రకారం ధరలు నిర్ణయించడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. ఎం.ఎస్ స్వామినాథన్ సిఫారసును అమలు చేసి కనీస మద్దతు ధర కల్పిస్తూ ఎంఎస్‌పి చట్టం చేయాలని రైతాంగం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వీరభద్రం, గణేష్, మాధవరావు, వెంకన్న, గురవయ్య, పెంటయ్య, లింగయ్య, మల్లయ్య, భద్రయ్య, కొండల్‌రావు, సరిత, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

**గార్ల,మే29,ప్రభాతవార్త:**

టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక ఎంఆర్‌సి ఆవరణలో సంఘం సీనియర్ నాయకులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు టిపిటిఎఫ్ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాపావత్ యాదగిరి, గుగులోతు బాలాజీలు మాట్లాడుతూ బాధ్యతల కోసం నిలబడి హక్కుల కోసం పోరాడే సంఘం టిపిటిఎఫ్ అని సంఘం ఎల్లప్పుడు ఉపాధ్యాయుల గొంతుకగా ఉంటుందన్నారు. ఉపాధ్యాయుల న్యాయపరమైన డిమాండ్లు సాధించడానికి అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. నేటి ఉపాధ్యాయులు పొందుతున్న సౌకర్యాలు ఎంతోమంది త్యాగాల ఫలితంగా వచ్చాయని వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో హన్మంతు, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సంతు, రామనాదం, రమేష్, శ్రీనివాస్, కన్నయ్య, సామ, వెంకటస్వామి, రాములు, బానోత్ లచ్చిరాం, కిరణ్, అనిల్‌కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## ఎన్ఆర్ఐ టీడీపీ ఫినిక్స్ ఆధ్వర్యంలో అన్నదానం

**బయ్యారం,మే29,ప్రభాతవార్త:**



స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా కొత్తపేట గంధంపల్లి గ్రామంలో ఎన్.టి.ఆర్ విగ్రహానికి వేణిగళ్ల అనిల్ కుమార్, వడ్లమూడి కోటేశ్వర రావు, సర్పంచ్ ప్రవీణ్‌నాయక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వేణిగళ్ల రవికుమార్ మిత్రబృందం, ఎన్ఆర్ఐ టీడీపీ ఫినిక్స్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సుమారు 1500మందికి పైగా నందమూరి అభిమానులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆకలి కొని పట్టెడన్నం పెట్టాలనే ఎన్.టి.ఆర్ ఆశయాన్ని కొనసాగిస్తూ అవసరమైన వారికి భోజనం అందించడం ద్వారా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా భావి తరాలకు ఎన్.టి.ఆర్ గొప్పతనం, సేవా స్ఫూర్తి, సంస్కారాలను చేరవేసే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.

## త్రాగునీటి సమస్య పరిష్కారంకై బావిలో పూడికతీత పనులు

**-సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్**

**బయ్యారం,మే29,ప్రభాతవార్త:**

బయ్యారం గ్రామ పంచాయతీ పరిధిలో మిషన్ భగీరథ నీరు సక్రమంగా రాకపోవడంతో వేసవి దృష్ట్యా ప్రతి ఇంటికి నీరు అందించాలనే సదుద్దేశ్యంతో శుక్రవారం బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ క్రేన్ సహాయంతో మంచినీటి బావిలో పూడికతీత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో సుమారుగా మూడు నుండి నాలుగు వేల మంచినీటి కుళాయిల కలెక్షన్లు ఉండడంతో ప్రతిరోజు ప్రజలకు మంచినీరు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈదుల చెరువు, రామచంద్రాపురంలోని రెండు బావులలో పేరుకపోయిన మట్టి పూడికతీత పనులను పూర్తిచేసి పైపులైన్ల ద్వారా నీటిని అందించాలనే లక్ష్యంతో పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎనుగుల ఉమ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎంపీడీవో కార్యాలయ అటెండర్ ధర్మయ్య పదవీవిరమణ

**మరిపెడ,మే29,ప్రభాతవార్త:**

ప్రభుత్వ కార్యాలయంలో అంకితభావంతో విధులు నిర్వహించిన అటెండర్ బల్లెం ధర్మయ్య సేవలు మరువలేనివని జిల్లా అదనపు కలెక్టర్, జెడ్పీసీఈవో పురుషోత్తం అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన ధర్మయ్య పదవీ విరమణ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని అతి పెద్ద మండలమైన మరిపెడలో 38సంవత్సరాల పాటు ఓర్పుతో సేవలు అందించడం అభినందనీయం అన్నారు. పదవీ విరమణ అనంతరం ధర్మయ్య ఆరోగ్యంతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ధర్మయ్య దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీవో సోమ్లానాయక్, అనితాదేవి, ఇమామ్‌సాబ్, రమేష్‌బాబు, యాకుబ్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ పోస్టుకు ధరఖాస్తుల ఆహ్వానం

**మహబూబాబాద్ రూరల్,మే29,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లాలో ఉన్న ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ పోస్టు భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఈఎస్డి కమిషనర్ ఆహ్వానిస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోస్టు పూర్తిగా కాంట్రాక్ట్ ప్రతిపాదికన భర్తీ చేయడం జరుగుతుందని ఎంపికైన అభ్యర్థికి రూ.32వేలు వేతనం చెల్లించడం జరుగుతుందన్నారు. అర్హులైన అభ్యర్థులు మీసేవా.తెలంగాణ.గో.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 30 నుండి జూన్ 15వరకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు విద్యార్హతలు, సాంకేతిక నైపుణ్యాలు, ఇతర అర్హతలు కలిగి ఉండాలని, ఎంపిక ప్రక్రియలో అనుభవం, సర్టిఫికేట్లు, ఇంటర్వ్యూలో సాధించిన ప్రతిభకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అన్నారు. అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## షార్ట్ సర్క్యూట్‌తో గడ్డివాము దగ్ధం

**మరిపెడ,మే29,ప్రభాతవార్త:**

మండలంలోని బుర్హాన్‌పురం శివారులో శుక్రవారం అగ్నిప్రమాదం చోటుచేసుకొని భారీగా నిల్వఉంచిన గడ్డివాము అగ్నికి ఆహుతైంది. గ్రామానికిచెందిన తిప్పారెడ్డి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ అవసరాల కోసం నిల్వ ఉంచిన వెయ్యి మోపుల గడ్డివాము షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకొని పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న గ్రామస్థులు సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తేవడానికి ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే గడ్డివాము దగ్ధమైందని బాధిత రైతు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు లక్ష వరకు ఆస్థినష్టం వాటిల్లినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.



# తాటి వనాన్ని దగ్ధం చేసిన వారిపై కేసు నమోదు చేయాలి



### -మోకుదెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్

**చెన్నారావుపేట, మే 29, ప్రభాతవార్త**

చెన్నారావుపేట మండలం లింగగిరిలో తాటి చెట్లను కావాలనే దగ్ధం చేసిన కడగండ్ల పెద్ద యాకయ్యపై కేసు నమోదు చేయాలనీ గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. లింగగిరి గ్రామంలో ఉన్న తాటి వనాన్ని యాకయ్య అనే వ్యక్తి తగులబెట్టడంతో సుమారు 20 తాటి చెట్లు పూర్తిగా కాలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాలిపోయిన తాటి వనాన్ని గౌడ కులస్తులతో కలిసి శుక్రవారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మోకుదెబ్బ రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గౌడ కులస్తులకు జీవ నాదారమైన తాటి, ఈత చెట్లను కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూస్వాములు ఇష్టారీతిన నరికి వేయడం, దగ్ధం చేయడం చేస్తున్నారని రమేష్ గౌడ్ ఆరోపించారు. నిజామాబాద్ జిల్లా బీంగల్ మండలం ముజుకూరు గ్రామంలో వెయ్యి ఈత చెట్లను జేసీబీ సహాయంతో ఒజ్జమ్ భూమేష్ తొలగించాడాన్నారు. హన్మకొండ జిల్లా కమలాపురం మండల కేంద్రంలో 1000, శనిగరంలో 200, గునిపర్తిలో 800 తాటి, ఈత చెట్లు అగ్నికి ఆహుతయ్యాయన్నారు. లింగగిరిలో యాకయ్య కావాలనే తాటి చెట్లకు నిప్పంటించడం జరిగిందన్నారు. సొంత భూమిలో ఉన్న తాటి, ఈత చెట్లను నరకాలంటే ఆబకారి, రెవెన్యూ అధికారుల అనుమతి అవసరం. అలాంటిది ఎవరి అనుమతి లేకుండా 20 తాటి చెట్లను యాకయ్య దగ్ధం చేయడం దారుణమైన చర్య అని అన్నారు. ఈ ప్రమాదం కారణంగా వాటి మీద ఆధారపడి బతుకుతున్న గౌడ కులస్థులు తమ జీవనోపాధిని కోల్పోయారన్నారు. ఈ విషయమై ఇప్పటికే స్థానిక పోలీసులకు, అబకారి శాఖ అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు రమేష్ గౌడ్ తెలిపారు. ఇప్పటికైనా ఆబకారిశాఖ, పోలీస్ అధికారులు వెంటనే స్పందించి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన గీత కార్మికులకు న్యాయం చేయాలని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ చెన్నారావుపేట మండల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్, లింగగిరి గౌడ సంఘం అధ్యక్షులు పులి రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు బూర్గు శ్రీనివాస్, అమీనాబాద్ గౌడ సంఘం అధ్యక్షులు అంబాల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు బూడిద చిన్న వెంకటేశ్వర్లు గౌడ్, పూజారి శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్లు గంగపురపు వెంకన్న, పులి అశోక్ గౌడ్, పరకాల రాజన్న గౌడ్, సట్ల నవీన్ గౌడ్, గట్టు వెంకటేశ్వర్లు గౌడ్, సప్పిడి సాగర్ గౌడ్, గట్టు ఎల్లాగౌడ్, పులి శోభన్ గౌడ్, మంద అఖిల్ గౌడ్, పులి సుమన్ గౌడ్, విలాసారాపు ఎల్లాగౌడ్, గంగాపురపు రాంబాబు గౌడ్, బొల్లెపెల్లి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్రతమండపం పరిసరాలలో అపవిత్రత

**యాదగిరిగుట్ట మే 29, ప్రభాత వార్త**

ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరి గుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థాన పరిధిలోని సత్యనారాయణ వ్రత మండపం, అన్నదానం ఆవరణలో గత కొన్ని రోజులుగా పందుల సంచారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నిత్యం వేలాది మంది భక్తులు సత్యనారా యణ స్వామి వ్రతాలు, పూజలు, ప్రత్యేక కార్యక్రమాల కోసం వచ్చి అన్నదానంలో స్వామివారి ప్రసాదంగా భోజ నం చేసే ఈ పవిత్ర ప్రాంగణంలో పందులు సంచరిస్తుండ డం భక్తుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. కోట్ల రూపాయలు ఖర్చు చేసి గత గత ప్రభుత్వం ఆలయాన్ని అభివృద్ధి చేసి పారిశుభ్రత విషయాన్ని పూర్తిగా మర్చిపో యినట్లు అయింది. దీంతో ఆలయ పవిత్రతకు ప్రతీకగా భావించే ఈ ప్రాంతాల్లో పందులు తిరుగుతున్న ఇలాంటి దృశ్యాలు కనిపిం చడం దేవస్థానం నిర్వహణలోని లోపాలను బయటపెడు తోందని భక్తులు విమర్శిస్తున్నారు. సత్యనారా యణ వ్రత మండపం, అన్న దానం అనేది యాదాద్రి క్షేత్రంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన ప్రాంతాలు. ప్రతి రోజు ఉదయం నుంచి రాత్రివరకు అనేక కుటుంబాలు ఇక్కడ వ్రతాలు చేసుకుని, స్వామి వారిని దర్శించుకున్న అనంతరం వ్రత మండపంలో అనేక పూజలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామి వారి ప్రసాదంగా భోజనం చేసి వెళ్లే ఇలాంటి పవిత్ర ప్రదేశంలో పందులు తిరుగుతుండడం చూసి భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వ్రత మండపం, అన్నదానం పరిసర ప్రాంతాల్లో చెత్త సక్రమంగా తొలగించక పోవడం, ఆహార వ్యర్థాలు పేరుకుపోవడం, పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగానే పందుల సంచారం పెరిగిందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా భక్తులు భోజనాలు చేసిన తర్వాత మిగిలిపోయే ఆహార పదార్థాలు, ప్లేట్లు, చెత్తను సమయానికి తొలగించకపో వడం వల్ల పందులు అక్కడికి చేరుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్నిచోట్ల డ్రైనేజీ సమస్యలు కూడా ఉండటంతో దుర్వాసన వ్యాపిస్తోందని, దీనివల్ల పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని భక్తులు చెబుతున్నారు. ఉదయం వ్రతాల సమయంలోనే కాకుండా రాత్రి వేళల్లో కూడా పందులు గుంపులుగా తిరుగుతున్నా యని స్థానిక వ్యాపారులు పేర్కొంటున్నారు. కొన్నిసార్లు భక్తుల చేతుల్లోని ప్రసాద సంచుల వైపు కూడా పందులు పరుగులు తీస్తు న్నాయని చెబుతు న్నారు. చిన్నపిల్లలు, మహిళలు తీవ్ర భయాందోళనకు గురవుతు న్నారని ఆవేదన వ్యక్తమవు తోంది. కొందరు భక్తులు తాము తెచ్చుకున్న పదా ర్థాలు తింటుండగా పందులు అకస్మాత్తుగా దగ్గరకు రావడం తో పరుగులు తీసిన ఘటన లు కూడా చోటుచేసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనలపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోట్లాది రూపా యల ఆదాయం ఉన్న దేవస్థా నం కనీస పారిశుధ్య నిర్వ హణ కూడా చేయలేకపోవడం బాధాకరమని పలువురు సీనియర్ సిటిజన్స్ విమర్శి స్తున్నారు. దేవాలయ ప్రాంగ ణం పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక సిబ్బందిని నియమిం చాలని, ప్రతిరోజూ పారిశుధ్య పర్యవేక్షణ ఉండాలని కోరు తున్నారు. భక్తుల నుంచి విరాళాలు, హుండీ ఆదాయం భారీగా వస్తున్నప్పటికీ భక్తు లకు అవసరమైన మౌలిక సదుపాయాలపై సరైన దృష్టి పెట్టడం లేదని ఆరోపిస్తు న్నారు. ఇక పండితులు, ఆగమ శాస్త్ర నిపుణులు కూడా ఈ అంశంపై తీవ్రంగా స్పందిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో అపవిత్ర జంతు వుల సంచారం శాస్త్రో క్తంగా మంచిది కాదని పేర్కొంటు న్నారు. ముఖ్యంగా వ్రతాలు నిర్వహించే ప్రదేశం పవిత్రంగా ఉండాలని, అక్కడ అపరిశు భ్రత చోటుచేసుకోవడం ఆధ్యాత్మికంగా కూడా సరైంది కాదనిఅభిప్రాయపడుతున్నారు. వ్రత మండపం పరిసరా లను శుద్ధి చేయించి, ప్రత్యేక పుణ్యాహవాచనం నిర్వహిం చాలని సూచిస్తున్నారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా దేవస్థానం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం గత కొంత కాలంగా యాదాద్రి పరిసర ప్రాంతాల్లో పందుల సమస్య పెరుగుతోందని తెలుస్తోంది. ముఖ్యంగా చెత్త నిర్వహణ సరిగా లేకపోవడం, భోజన శాలల వద్ద వ్యర్థాలను యథేచ్ఛగా పడేయడం వల్ల పందులు ఆలయ పరిసరా ల్లోకి వస్తున్నాయని అంటు న్నారు. అయినప్పటికీ సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు కనిపించడం లేదని ఆరోపిస్తున్నారు. కొంత మంది భక్తులు ఈ ఘటనలను వీడియోలు, ఫోటోల రూపంలో సోషల్ మీడియాలో పోస్టు చేయడం తో విషయం మరింత చర్చనీయాంశమైంది. "పవిత్ర క్షేత్రంలో ఇలాంటి పరిస్థితు లా?", "భక్తుల మనోభావాల ను దేవస్థానం గౌరవించడం లేదా?" అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. యాదాద్రి రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మక క్షేత్రంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఇలాంటి ఘటనలు దేవస్థానం ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయని అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా దేవస్థానం అధికారులు మాత్రం ఈ అంశంపై ఇప్పటివరకు స్పష్టంగా స్పందించలేదు. భక్తుల నుంచి ఫిర్యాదులు వస్తున్నప్పటికీ అధికారులు సమస్యను పెద్దగా పట్టించు కోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీసం వ్రత మండపం, అన్నదానం వంటి పవిత్ర ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని ఏర్పాటు చేసి, చెత్తను తరచూ తొలగించి, పందులు రాకుండా నిరోధక చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు. అలాగే ఆలయ పరిసర ప్రాంతాల్లో సంచరించే పందులను పట్టుకునేందుకు మున్సిపల్ అధికారులు, పశుసంవర్ధక శాఖతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత ప్రణాళిక రూపొందించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు భక్తుల మనోభా వాలను దృష్టిలో ఉంచుకుని దేవస్థానం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆధ్యాత్మిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. యాదాద్రి వంటి ప్రముఖ పుణ్యక్షేత్రంలో పరిశుభ్రత, పవిత్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచిస్తున్నారు.






## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పెద్ది స్వప్న



**నెక్కొండ, మే 29, ప్రభాతవార్త**

ముదిగొండ గ్రామ బిఆర్ఎస్ నాయకులు సమ్మెట రాంచంద్రు ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం వారి చిత్రపటానికి మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో గటిక అజయ్ కుమార్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరన్న, కొమ్ము రమేష్ యాదవ్, జాటోత్ రమేష్ నాయక్, బొల్లెబోయిన విరస్వా మి, కారింగుల సురేష్ గౌడ్, మాతంగి రాజు, సర్పంచ్ పున్నం రంగారెడ్డి, విజయ వీరునాయక్, కోర్లపాటి ప్రభాకర్, అశోక్, వీరు నాయక్, ఉప సర్పంచ్ కావటి కుమార్, అశోక్, విరస్వామి, సీతారాంపురం గ్రామ పార్టీ అధ్యక్షులు చెవ్వా రాజ్ కుమార్, తిప్పాని సుభాష్ పాల్గొన్నారు

## పాఠశాలలకు పుస్తకాల పంపిణి

**నర్సంపేట, మే 29, ప్రభాతవార్త**



2026-27 సంవత్సరానికి గాను పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు రాగా శుక్రవారం మండల విద్యాధికారి కొర్ర సారయ్య మండల విద్యా వనరుల కేంద్రంలో పాఠశాలలకు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో గురుకులాలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. 100 పాఠ్యపుస్తకాలు రావడం జరిగిందని జూన్ 12 వరకు అన్ని పాఠశాలలో పాఠ్యపుస్తకాలను అందించడం జరుగుతుందన్నారు. పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి పార్టీ పుస్తకం చేరే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

## కేయూ వీసీని కలిసిన తెలంగాణా రాష్ట్ర మై భారత్ స్టేట్ డైరెక్టర్ అన్వేశ్

**ఎడ్యుకేషన్ కేయూ, మే 29 ప్రభాతవార్త :**



తెలంగాణా రాష్ట్ర మై భారత్ స్టేట్ డైరెక్టర్ సిహెచ్. అన్వేశ్ కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డిని వైస్ ఛాన్సలర్ కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హన్మకొండ నుంచి పదోన్నతిపై రాష్ట్రస్థాయి అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అన్వేశ్‌ను ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ అభినందించారు. విశ్వవిద్యాలయ జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్) సహకారంతో నిర్వహించవలసిన కార్యక్రమాలు, గతంలో నిర్వహించిన వివిధ సమావేశాలు భవిష్యత్తులో చేపట్టవలసిన కార్యాచరణలపై చర్చించారు. అదేవిధంగా రాష్ట్రస్థాయి ఈవెంట్లను విశ్వవిద్యాలయ జాతీయ సేవాపథకంతో అనుసంధానం చేస్తూ సంయుక్త కార్యక్రమాలు నిర్వహించే అంశాలపై కూడా సమీక్ష నిర్వహించారు. అదేవిధంగా మై భారత్ హన్మకొండ జాయింట్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన భూక్యా సంజీవ్‌ను వైస్ ఛాన్సలర్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. విశ్వవిద్యాలయ స్థాయిలో 11యూత్ పార్లమెంట్‌లను విజయవంతంగా నిర్వహించినందుకు జాతీయ సేవాపథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణను అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ఆఫీసర్ ఆన్ స్పెషల్‌డ్యూటీ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్‌లాల్, జాతీయ సేవాపథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసంనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# సరస్వతి అంత్య పుష్కరాల్లో పాల్గొన్న ఎంసీహెచ్‌ఆర్‌డీ వైస్ చైర్మన్

కాటారం, మే 29, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, ప్రస్తుత మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీహెచ్‌ఆర్డీ ) వైస్ చైర్మన్, డైరెక్టర్ జనరల్ శాంతికుమారి శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరాన్ని సందర్శించారు. క్షేత్రంలో కొనసాగుతున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా ఆమె సరస్వతి ఘాట్ వద్ద పవిత్ర పుష్కర స్నానం ఆచరించారు. పుష్కర స్నానం అనంతరం గోదావరి నదీ తీరంలో ఏర్పాటు చేసిన బోటింగ్



సౌకర్యాన్ని ఆమె పరిశీలించారు. నదిలో పడవ ప్రయాణం చేస్తూ ప్రకృతి అందాలను, పుష్కర ఘాట్ల పరిసరాలను వీక్షి ంచారు. ఆ తర్వాత కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయానికి చేరుకున్న శాంతికుమారికి అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ఆమె ముక్తీశ్వర స్వామి వారికి, కాలభైరవ స్వామి వారికి, శుభప్రదాయిని సరస్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆమెకు ఆశీర్వచనం అందించి, స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ అప్పగింత

పలిమెల, మే 29, ప్రభాతవార్త:



మండలంలోని తిమ్మేటిగూడెం గ్రామానికి చెందిన పోడెం బ్రహ్మేశ్వర్ పది రోజుల క్రితం తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకోవడంతో పలిమెల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన పలిమెల ఎస్సై జె. రమేష్ వెంటనే స్పందించి సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా మొబైల్‌ను బ్లాక్ చేయించారు. అనంతరం సాంకేతిక పరిజ్ఞానంతో సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ సహాయంతో మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేసి గుర్తించారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను అసలు యజమాని పోడెం బ్రహ్మేశ్వర్‌కు పలిమెల పోలీస్ స్టేషన్‌లో పోలీసు అధికారుల చేతుల మీదుగా అప్పగించారు. పలిమెల పోలీస్ అధికారులు మాట్లాడుతూ, మండలంలో ఎవరైనా తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సమయానికి ఫిర్యాదు చేస్తే సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా మొబైల్‌ను త్వరగా గుర్తించి తిరిగి అప్పగించే అవకాశం ఉంటుందని తెలిపారు.

## మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఉప సర్పంచ్‌ల ఫోరం కమిటీ

**కాటారం మండల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంత్రికి ఘన సన్మానం**

కాటారం, మే 29, ప్రభాతవార్త



రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును శుక్రవారం కాటారం మండల ఉప సర్పంచ్‌ల ఫోరం కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులతో పాటు, ఉప సర్పంచ్‌ల సమస్యలపై మంత్రితో వారు చర్చించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబుకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కర్నా ఉమాశంకర్, ఉప సర్పంచ్‌లు కొండగొర్ల బాణయ్య, పాడి రమేష్, పాలరాపు వెంకటస్వామి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చేస్తే కేసులు పెట్టించిన దుర్మార్గుడు దుద్దిళ్ల శ్రీధర్

**బీఆర్ఎస్..బీజేపీలవి రాజకీయాలనడం విడ్డూరమే**

**దేశానికి రక్షణగా నిలిచే జవాన్‌తో పోల్చిన రైతును గుర్తించాలి**

**దొంగ మానిఫెస్టో మీరు రాసి మమ్మల్ని దోషులుగా చూపించే ప్రయత్నం చేస్తుండ్రు**

**దుద్దిళ్ల కుటుంబానికి ఈ ప్రాంత ప్రజలతో ఓట్ల సంబంధమే**

**40ఏండ్లుగా అధికారం ఇస్తే మా గురించి ఏనాడు ఆలోచన చేయలే**

**ధాన్యం కొనుగోళ్లపై మంథని ఎమ్మెల్యే కళ్లు తెరువాలే**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

కాటారం, మే 29, ప్రభాతవార్త

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేయడం లేదని, లారీలు వస్తలేవంటూ దుద్దిళ్ల శ్రీధర్ స్వగ్రామంలో రైతులు రోడ్డెక్కి గగ్గోలు పెడితే నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం కాటారం మండలం రేగుల గూడెంలో శ్రీరుద్ర జిన్నింగ్ మిల్ లో గోదాంలో మూడు రోజులుగా అన్లోడింగ్ కొరకు వెయిటింగ్ లో ఉన్న లారీలు, గుమ్మళపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి ఆయన పరిశీలించారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో ఓ వైపు రైతులు వడ్లు కొంటలేరని ఆందోళన చేస్తుంటే మరోవైపు బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన రివ్యూలో రైతులకు ఎలాంటి సమస్యలు లేవని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ మాట్లాడుతున్నాడని ఆయన విమర్శించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతుల పక్షాన నిలబడితే బీఆర్ఎస్, బీజేపీ పార్టీ కావాలనే రాజకీయం చేస్తున్నాయనడం విడ్డూరంగా ఉందన్నారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ కళ్లు తెరిపించడానికే ప్రత్యక్షంగా ఇక్కడకు వచ్చామని, పోసిరెడ్డి అనే రైతు తన వడ్లు 50రోజుల తర్వాత కూడా కాంటాకు నోచుకోకుండా కవర్లు కప్పుకుని ఉంటున్నాడని ఆయన వివరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, మంథని ఎమ్మెల్యే కళ్లు తెరువాలని డిమాండ్ చేశారు. మంథని ఎమ్మెల్యే స్వయానా రైతు కాకపోవడం, ఆ కుటుంబానికి ఈ ప్రాంతానికి ఎలాంటి సంబంధం లేకపోవడంతో రైతులను, ప్రజలను పట్టించుకోవడం లేదని, దుద్దిళ్ల కుటుంబానికి ఈ ప్రాంత ప్రజలతో కేవలం ఓట్ల సంబంధం మాత్రమే ఉండటం మూలంగా ఈ దుస్థితి నెలకొందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఏం చేసిందని మాట్లాడుతున్నారని, ఇదే గుమ్మళ్లపల్లి గ్రామంలో మూడు వేల ఎకరాలకు రైతుబంధు ఇచ్చి ఆదుకున్నామని ఆయన గుర్తు చేశారు. తాము ఏనాడు రాజకీయం చేయలేదని, రెండున్నర ఏండ్ల తర్వాత పని చేయకుండా ప్రజల పక్షాన ఆలోచన చేయకుండా చిత్రగుప్తుడిలా 420హామీలతో దొంగ మానిఫెస్టో రాసి మమ్మల్ని దోషులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. దేశానికి జవాన్ ఎలా రక్షణగా ఉంటదో రైతు కూడా దేశానికి అన్నం పెట్టడానికి అనునిత్యం తన రక్తాన్ని దారపోస్తడని, అనేక ఇబ్బందులు పడి ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతును జవాన్‌తో పోల్చిన విషయాన్ని మంథని ఎమ్మెల్యే గుర్తించాలన్నారు. తడిసి ముద్దయిన వడ్లను కొంటమని రైతులకు భరోసా ఇచ్చి ఈనాడు పూర్తిగా వడ్లు కొనకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. దుద్దిళ్ల కుటుంబానికి అన్నం పెట్టిన మండలం కాటారమని, కాటారం మండల ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వస్తే అప్పుడు వేల ఓట్ల మెజార్టీ ఇచ్చి అందలం ఎక్కిస్తుండ్లన్నారు. 40ఏండ్లుగా అధికారం ఇస్తే అమెరికా పోయి వేల కోట్లు సంపాదించుకుంటున్నారని, అయినా కాటారం మండల ప్రజల గురించి ఆలోచన చేయడంలేదని, మా పిల్లల భవిష్యత్ గురించి మాట్లాడరని, తాము మాట్లాడితే అపవాదులు వేస్తున్నారని అన్నారు. ప్రత్యక్షంగా ఇక్కడే ఉండి మాట్లాడుతున్నామని కేంద్రానికి వచ్చి చూడాలని డిమాండ్ చేశారు. కొండంపేట పత్తి మిల్లుకు వెళ్తే అక్కడ నాలుగు రోజులుగా అన్‌లోడ్ కాకుండా లారీలు నిలిచిపోయి ఉన్నాయన్నారు. కాంటా పెట్టే సమయంలో మూడు నాలుగు కిలోల కటింగ్ పెడుతున్నారని, ఇలాంటి పరిస్థితులు ఎప్పుడు లేవన్నారు. ఈ ప్రాంతంతో సంబంధం లేకపోయినా మూడు ఓట్లు ఉన్న కుటుంబానికి 40ఏండ్లు అధికారం ఇచ్చిండ్లని గ్రహించాలన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ మీ తమ్ముడిని కల్లాల కాడికి ఎందుకు పంపిస్తలేవని ప్రశ్నించారు. పదవి ఇచ్చారు కదా ఎందుకు రావడం లేదో సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ఇద్దరికి ఉద్యోగాలు ఇవ్వలేదని, రెండు ఇండ్లు ఇవ్వకపోగా కనీసం ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొంటలేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలు చూసి మాట్లాడుతుంటే తిడుతున్నామని బదనాం చేస్తున్నారని అన్నారు. గౌరయ్య తన చెప్పుతో తాను కొట్టుకుంటే ఆ కుటుంబంపై దాడులు చేశారని, చేసిన తప్పుకు మేమే కొట్టుకుంటున్నమని రైతులు అంటున్నారని, కానీ ఆ పరిస్థితి మీకు రాకుండా చూసుకోవాలని ఆయన హితవు పలికారు.

**అతిత్వరలో జైలు భరోకు శ్రీకారం చుడుతాం...**

కాటారం సబ్ డివిజన్ పోలీసులు అతిగా చేస్తున్నారని అతిత్వరలో జైలుభరో కార్యక్రమానికి శ్రీకారం చుడుతామని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హెచ్చరించారు. మంథనిలో మొదలు అయితది అనుకున్నాం కానీ కాటారంలో మొదలుపెడుతామన్నారు. రైతుల కోసం పోరాటం చేసిన బీఆర్ఎస్ నాయకులపై మీరు కేసులు పెట్టించి చిత్ర హింసలకు గురి చేస్తు ఉన్నరన్నారు. ఖబర్దార్ కాటారం పోలీసులు ... ఎంతమంది మీద కేసులు పెట్టుకుంటరో పెట్టుకోండని అన్నారు. అతి త్వరలో కాటారం పోలీస్‌స్టేషన్‌కు బీఆర్ఎస్ పార్టీ నాయకులంతా వస్తం ఎంతమందిపై కేసులు పెట్టి ఏ జైలుకు పంపిస్తరో పంపించండని అన్నారు. ప్రతిపక్షంగా ప్రజల పక్షాన మాట్లాడుతుంటే మా నాయకులపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురిచేస్తున్న పోలీసుల చిట్టా రాసిపెడుతున్నామని, ప్రతి పేరును పింక్‌బుక్‌లో రాసుకుని మా ప్రభుత్వం రాగానే అమలు చేస్తమని ఆయన హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లా మాజీ జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్, రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ కాటారం మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, శ్రీలక్ష్మి ్ర చౌదరి, జక్కు శ్రవణ్, చీమల వంశీ, రత్న రమేష్ రెడ్డి, చిట్యాల సమ్మయ్య,కొండగొర్ల వెంకటస్వామి, తూటి మనోహర్ తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మీయ కలయిక...అంతలోనే అనంత లోకాలకు

**ముంచేసిన ప్రమాదం..**
**అనాథలైన ఇద్దరు పిల్లలు**
**కన్నీరు మున్నూరు అవుతున్న "పూర్వ" విద్యార్థుల స్నేహితులు**
**గ్యాస్ లీకై పదవ తరగతి పూర్వ విద్యార్థిని మహేశ్వరి మృతి.**



.నర్సింహులపేట,మే 29 ప్రభాతవార్త:

కాల చక్రంలో కలిసిపోయిన బాల్య జ్ఞాపకాలను వెలికితీస్తూ, సుమారు 20 ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకున్న ఆ స్నేహితుల ఆనందం ఎంతో కాలం నిలవలేదు...ఆత్మీయ పలకరింపులు, చిన్ననాటి ముచ్చట్లతో మురిసిపోయిన ఆ స్నేహ బంధం కేవలం పది రోజుల వ్యవధిలోనే ముగిసిపోయింది. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం వంతడపల గ్రామానికి చెందిన గడ్డం మహేశ్వరీ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.రెండు దశాబ్దాల తర్వాత 'గెట్ టుగెదర్...మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్న 20062007 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఇటీవలి కాలంలో అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు.

దాదాపు 20 ఏళ్ల సుదీర్ఘ కాలం తర్వాత ఒకరినొకరు చూసుకోవడంతో అందరి కళ్లలోనూ ఆనంద బాష్పాలు రాలాయి. ఒకప్పుడు ఒకే బెంచీపై కూర్చుని చదువుకున్న రోజులు, ఆటలు,పాటలు,క్లాస్‌రూమ్ అల్లరి... ఇలా ప్రతి ఒక్క జ్ఞాపకాన్ని నెమరువేసుకుంటూ రోజంతా ఎంతో ఉల్లాసంగా గడిపారు.తరచూ కలుస్తూ ఉండాలని,గ్రూప్‌లో టచ్‌లో ఉందామని స్నేహితులకు చెప్పి వీడ్కోలు తీసుకుంది.కానీ ఆ కలయికే ఆఖరిదవుతుందని వారు ఊహించలేక పోయారు. మృత్యువుతో పోరాడి ఓడిన మహేశ్వరి మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం వంతడపల గ్రామానికి చెందిన



మహేశ్వరి

కుటుంబం ఖమ్మంలో ఉంటూ వృత్తిరీత్యా వంటలు చేసే క్యాటరింగ్‌లో పని చేస్తుండగా గ్యాస్ లీక్ అయి మంటలు అంటుకున్నాయి. హుటాహుటిన ఆసుపత్రిలో చేరినప్పటి నుంచి మహేశ్వరి పరిస్థితి అత్యంత విషమంగా మారింది.వైద్యులు ఆమెను కాపాడ టానికి శతవిధాలా ప్రయత్నించినప్పటికీ,శరీరం ఎక్కువ శాతం కాలిపోవడంతో చికిత్సకు స్పందించలేదు.మృత్యువుతో కొన్ని రోజుల పాటు పోరాడిన మహేశ్వరి,పరిస్థితి మరింత క్షీణించ డంతో చివరకు తుదిశ్వాస విడిచింది.అనాథలైన ఇద్దరు పిల్లలు...మహేశ్వరి మృతితో ఆమె ఇద్దరు చిన్న పిల్లలు అనాథలయ్యారు."అమ్మా.. లేవమ్మా' 'అంటూ ఆ చిన్నారులు మృతదేహం వద్ద రోదిస్తున్న తీరు అక్కడున్న వారి గుండెలను పిండేసింది. భార్యను కోల్పోయిన భర్త ఆవేదన వర్ణనాతీతంగా మారింది.ఆ కుటుంబం అంతా ఒక్కసారిగా చీకట్లోకి నెట్టబడింది. కన్నీరుమున్నీరవుతున్న స్నేహితులుపది రోజుల క్రితమే తమతో కలిసి దిగిన సెల్ఫీలు,ఎంతో ఆప్యాయంగా కౌగిలించుకున్న మహేశ్వరి ఇక లేదనే నిజాన్ని తోటి విద్యార్థులు జీర్ణించుకోలేక పోతున్నారు.మహేశ్వరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,మాతృత్వాన్ని కోల్పోయిన ఆ ఇద్దరు పిల్లలను,ఆమె కుటుంబాన్ని ఆ భగవంతుడే ఆదుకోవాలని పూర్వ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

## దొంగతం చేసిన వారిని పట్టుకున్న పోలీసులు.

**బంగారం, వెండి, నగదు స్వాధీనం. -8మంది అరెస్ట్**



మంగపేట మే29, ప్రభాతవార్త.

మంగపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగపేట, గంపొనిగూడెం, కమలాపురం, నర్సాపురం బోరు గ్రామాల్లో జరిగిన పలు చోరీ కేసులను ఛేదించి 8 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై టీవీఆర్ సూరి, శ్రీకాంత్ లు తెలిపారు. శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. దొంగల వివరాలను తెలిపారు. మంగపేట మండలంలోని కమలాపురంకు చెందిన నిమ్మల వినయ్ కుమార్, పరమాత్ముల శివ, బోయి పరుశురాం, రాయరకుల సారయ్య, నిమ్మల కుమార్, భూక్యా ప్రవీన్, ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లికి చెందిన మహ్మద్ బిజిగిరి, కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం బ్రాహ్మణపల్లికి చెందిన బండి తరుణ్ లు ఈ కేసులో ప్రధాన నిందితులని తెలిపారు. వీరిపై గతంలో కూడా పలు దొంగతనం కేసులు నమోదై ఉండగా, పలుమార్లు జైలుకు వెళ్లివచ్చినట్లు విచారణలో తెలిసింది. నిందితుల నుండి 1/2 తులం బంగారం, 40 తులాల వెండి వస్తువులు, మూడు బైక్ లు రూపాయలు10 వేలు , 30 కేజీల కాపర్ వైరు, 3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుట్లు వెల్లడించారు. వీరు మంగపేట, కొత్తగూడెం, నిజామాబాద్ ప్రాంతాల్లో పలు చోరీలకు పాల్పడినట్లు విచారణలో ఒప్పుకున్నట్లు సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్ ఐ టీవీఆర్ సూరి, శ్రీకాంత్ లు తెలిపారు. ప్రజలు వేసవి కాలంలో చోరీలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రజలు రాత్రి సమయంలో ఆరు బయట నిద్రించే సందర్భాల్లో బంగారు ఆభరణాలు ధరించకుండా ఉండాలని ఇంటికి తాళాలు వేసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## 14 ప్రబంధ సేవా కాలం పారాయణం చేస్తున్న అర్చకులు

**యాదాద్రిలో ప్రారంభమైన నమ్మాళ్వార్ల తిరునక్షత్ర ఉత్సవాలు**



యాదగిరిగుట్ట మే 29, (ప్రభాత వార్త ):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నమ్మాలవార్ల తిరునక్షత్ర ఉత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి ఈ ఉత్సవాలు మూడు రోజుల పాటు జరుగుతాయని ఆలయ అర్చకులు తెలిపారు ఈ సందర్భంగా ఆల్వార్ల ఉత్సవమూర్తికి తిరువంజన క్రియ చేసిన అనంతరం ఉత్సవ మూర్తికి ప్రత్యేక పురపాటు సేవలో అధిష్టింపజేసి ఆలయ తెరువు మాడవీధులలో మంగళ వాయిద్యాలతో ఊరేగింపు చేశారు. ఈ ఊరేగింపులో తిరుప్పావై తిరువాయుముజి తిరుప్పల్లాండు వంటి ప్రబంధ సేవా కాలం పారాయణాలను పటించారు ఈ ఉత్సవాల కోసం ప్రత్యేకంగా ఆరుగురు ఇతర ఆలయాలనుండి అర్చకులను ఆహ్వానించారు ఈ ఉత్సవాలు ఆదివారంతో ముగుస్తాయని ఆలయ అర్చకులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాందూరి వెంకటాచార్యులు సురేంద్ర చార్యులు శ్రీధర్ ఆచార్యులు కిరణ్ కుమార్ ఆచార్యులు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూమిలేని ఉపాధి కూలీలకు రూ. 12 వేలు ఇవ్వాలి

కొండమల్లేపల్లి,మే29,ప్రభాతవార్త:.

భూమిలేని ఉపాధి కూలీలకు 12 వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిననంనేనిపల్లీ గ్రామంలో ఉపాధిహామీ కూలీల పని ప్రదేశంలో కూలీల సమస్యలు తెలుసుకొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వ్యవసాయ కూలీలకు 12వుల రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పటికి అమలు చేయలేదని,అర్హత ఉన్న కుటుంబాలకు వెంటనే చెల్లించాల డిమాండ్ చేశారు.50 ఏళ్లు నిండిన వ్యవసాయ కార్మికులకు నెలకు 5వేల చొప్పున పింఛన్ ఇవ్వాలని,ఉపాధి హామీ పని ప్రదేశంలో మౌలిక వసతులు,ఆరగడ్డ పారలు, ఇతర మౌలిక వసతులు కల్పించి,కొత్త చట్టంద్వారారెండుపూటలఫోటోవిధానాన్నిరద్దు చేయాలన్నారు.

# బాలపేట గ్రామంలో ఈజీఎస్ కూలీలకు మజ్జిగ పంపిణీ

తల్లాడ మే 29 ప్రభాతవా

తల్లాడ మండలం బాలపేట గ్రామంలో ఆ గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు చిట్టెం నరసింహారావు రమాదేవి దంపతుల కుమారుడు చిట్టెం ఉమా మహేశ్వరరావు పెళ్లిరోజు పురస్కరించుకొని గ్రామంలో ఈజీఎస్ కూలీలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఆ గ్రామ సర్పంచ్ కోసూరి ధనలక్ష్మి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ ధనలక్ష్మి మాట్లాడుతూ ఈ వేసవికాలం దృష్ట్యా,ఎండలు అధికమవడంతో కూలీల దాహార్తి తీర్చేందుకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని తలపెట్టిన మహేశ్వరరావు నిజంగా అభినందనీయడని. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్నలను పొందు కోవాలని ఈ సందర్భంగా ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆమెతో



పాటు ఆ గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కోసూరి వెంకట నరసింహారావు,బిఆర్ఎస్ నాయకులు చిట్టెం నరసింహారావు,మజ్జిగ వితరణ దాత చిట్టెం ఉమామహేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ పూర్ణకంటి వెంకటేశ్వరరావు,వార్డు మెంబర్ లు గొడ్ల వెంకటేశ్వర్లు,పులి నిర్మల,ఆ పార్టీ సీనియర్ నాయకులు నంద్యాల పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ లో మహిళలు భిక్షాటన

తల్లాడ మే 29 ప్రభాతవా

మహిళా సంఘాలకు ఆర్థిక పరిపుష్టి కల్పించడం కోసం నిరంతరం శ్రమిస్తుండగా మా సమస్యలు పరిష్కరించమని ఎనిమిది రోజుల నుండి ఎండను సైతం లెక్కచేయకుండా రోడ్డు పక్కన ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకో కపోవడంతో మేం భిక్షాటన చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని శుక్రవారం వీవోల సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమానికి



శ్రీకారం చుట్టారు గత ఎనిమిది రోజుల నుండి న్యాయమైన సమస్యల పరిష్కారం కు చొరవ చూపాలని శాంతియుతంగా ఆందోళనకు సిద్ధమై విధులకు గైర్హాజరై ఆందోళన చేస్తుండగా ప్రభుత్వం కనీస న్యాయమైన సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోగా చర్చలకు కూడా తమ నాయకుల్ని ఆహ్వానించకపోవడం ఆందోళన కలిగిస్తుందని వివోఏలు భిక్షాటన చేసే పరిస్థితికి ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఆరోపించారు ఈ కార్యక్రమంలో డి సుజాత బి భాను శ్రీ వి కళావతి కే విజయలక్ష్మి ఎం అనసూర్య పి నాగ ప్రసన్న వెంకటలక్ష్మి దుర్గ పుష్ప లలిత ఆమని గోవిందమ్మ పాల్గొన్నారు

# ఓటరు జాబితా సవరణ వేగవంతం చేయాలి



**అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదయ్యేలా చర్యలు.**

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి ఆదేశం**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, మే 29:** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేసి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి ఆదేశించారు. ఎస్ఐఆర్2026 ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా నుంచి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఇన్చార్జి ఆర్డీవో ప్రతాప్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ, స్వచ్ఛమైన మరియు ఖచ్చితమైన ఓటరు జాబితాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాదిగా నిలుస్తాయని అన్నారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించ బడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇంటింటికీ బీఎల్వోల సందర్శన.ఓటరు జాబితా సవరణలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు) ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, తిరిగి సేకరిస్తున్నారని తెలిపారు. ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఆన్లైన్లోనూ నమోదు సౌకర్యం.ఓటర్లు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం ఇంటిగ్రేటెడ్ నెట్వర్క్ ద్వారా ఆన్లైన్ సౌకర్యం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేసి వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఎన్నికల శాఖ అధికారులు, ఏఈఆర్వోలు, బీఎల్వోలు, సూపర్వైజర్లు, తహసీల్దార్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అన్ని మండలాల ఏఈఆర్వోలు, బీఎల్వోలు, సూపర్వైజర్లు, ఎన్నికల తహసీల్దార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల ప్రణాళికపై అవగాహన కార్యక్రమం

**గర్భిణుల నుంచి రెండేళ్ల చిన్నారుల వరకు పోషణ, ఆరోగ్య సంరక్షణ కీలకం.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** జిల్లా కేంద్రంలోని గొల్లవాడ అంగన్వాడీ కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వెయ్యి రోజుల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములుగు శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారికె. శిరీష, కౌన్సిలర్ గోనెల భరత్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గోనెల భరత్ మాట్లాడుతూ, గర్భధారణ నుంచి చిన్నారి రెండేళ్లు పూర్తి చేసుకునే వరకు ఉండే వెయ్యి రోజులు పిల్లల శారీరక, మానసిక వికాసానికి అత్యంత కీలకమని తెలిపారు. తల్లులు, కుటుంబ సభ్యులు ఈ దశలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి కె. శిరీష మాట్లాడుతూ, గర్భం దాల్చిన నాటి నుంచి తల్లి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు. ప్రతి నెల గర్భిణుల బరువు, ఆరోగ్య పరిస్థితిని పరిశీలించడంతో పాటు రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు పట్టించాలని, ముఖ్యంగా పసుపు రంగులో ఉండే ముర్రుపాలు తప్పనిసరిగా ఇవ్వాలని చెప్పారు. పుట్టిన వెంటనే అవసరమైన టీకాలు వేయించడంతో పాటు ఆరు నెలల వయస్సు వచ్చే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారం ప్రారంభించి, ఏడో నెల నుంచి తొమ్మిదో నెల వరకు ద్రవ రూపంలో ఆహారం అందించాలని తెలిపారు. అనంతరం ఘన ఆహారాన్ని క్రమంగా పరిచయం చేస్తూ అన్ని రకాల పోషకాహార పదార్థాలు అందించాలని సూచించారు.చిన్నారుల ఎదుగుదల దశలను వివరిస్తూ, పుట్టినప్పటి నుంచి మూడు నెలల వరకు తల్లిదండ్రుల స్వరాన్ని గుర్తించడం, వస్తువులను పట్టుకోవడం, తలను తిప్పడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. మూడు నుంచి ఆరు నెలల వయస్సులో బోర్లపడడం, వస్తువుల కదలికలను గమనించడం, చేతులపై లేవడానికి ప్రయత్నించడం జరుగుతుందని చెప్పారు. ఏడు నుంచి తొమ్మిది నెలల వయస్సులో పిల్లలు స్వయంగా కూర్చోవడానికి ప్రయత్నిస్తారని, ఒక సంవత్సరం నాటికి నిలబడేందుకు ప్రయత్నిస్తారని పేర్కొన్నారు. రెండేళ్ల వయస్సు వచ్చే సరికి నడవడం, ఆటలు ఆడడం, వస్తువులను పట్టుకోవడం, పెద్దలు చేసే పనులను అనుకరించడం, స్వయంగా ఆహారం తినేందుకు ప్రయత్నించడం వంటి అభివృద్ధి లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు విజయలక్ష్మి, లక్ష్మికాంతమ్మ, సుభద్ర, సుగుణ, లత, మాధవి, వీరలక్ష్మి, శ్యామల, హబ్ సిబ్బంది శిరీష తదితరులు పాల్గొన్నారు.

# చేరుకూరు ధర్మవరం రహదారికి అటవీశాఖ అనుమతులు ఇవ్వాలి

**గ్రామపంచాయతీ లలో తీర్మానం చేయాలనీ**

**సర్పంచ్ లకు వినతిపత్రం... సిపిఎం....**

**ప్రభాత వార్త వాజేడు** వాజేడు మండలం చేరుకూరు ధర్మవరం ఆర్ అండ్ బి రహదారి కి అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని గ్రామపంచాయతీ లలో తీర్మానం చేసి ఉన్నత అధికారులకు, జిల్లా మంత్రి, అటవీశాఖ చైర్మన్, ఇతర ప్రజాప్రతినిధులకు పంపాలని ధర్మవరం అయ్యవారిపేట, చింతూరు, పేరూరు, చేరుకూరు గ్రామపంచాయతీ సర్పంచ్ లకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణానికి అటవీశాఖ అధికారులు అడ్డంకులు తెలపటం తో నిర్మాణం నిలిపివేశారని, రహదారి నిర్మాణం చేపట్టక పోవ్వట తో గుంతలు ఏర్పడి, రహదారి ధ్వంసం అయి బస్సు, ఆటో అంబులెన్సు, కనీసం మోటార్ సైకిల్ కూడా వెళ్ళాలి అన్న 3 కిలో మీటర్ పరిధిలో నానా ఇబ్బంది పడుతున్నారు అని అనేక ప్రమాదాలు జరిగాయి అని అయినా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని 2021 సంవత్స్నర లో 13 కోట్లు లిజూని నిధులు మంజూరు కాగా అట్టి నిధులలో మిగిలిన రహదార్లు పూర్తిగా కాగా కేవలం 3కిలో మీటర్ పరిధిలో అటవీశాఖ అభ్యన్తరం తో ఆగిపోయిందని, రహదారి నిర్మాణానికి అటవీశాఖ 47,50,000 రూపాయలు నష్ట పరిహారం చెల్లిస్తే అనుమతులు ఇస్తాం అని తెలిపినట్లు ఆర్ అండ్ బి అధికారులు తెలిపారని, అట్టి నష్ట పరిహారని కి ప్రభుత్వం అటవీశాఖ కు చెల్లించి రోడ్డు నిర్మాణానికి చెర్యలు తీసుకోవాలని ఈ రహదారి పరిధిలో గ్రామపంచాయతీ లలో తీర్మానం చేసి పంపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు గౌరారపు చంద్రశేఖర్, బలుసుపాటి నరేష్, ముత్తేబోయిన మహేందర్ తదితరలు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## రేడియం స్టిక్కర్లు లేకుంటే ట్రాక్టర్ సీజ్

**లైసెన్స్ లేకుండా నడిపితే చట్టపరమైన చర్యలు**

**పసర సి. ఐ.,ఎస్. ఐ. హెచ్చరిక'**



**గోవిందరావుపేట, ప్రభాతవార్త:** మండలంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పసర పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. ట్రాక్టర్ ట్రాలీలకు వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలని, లైసెన్స్ లేకుండా ట్రాక్టర్ నడిపితే వాహనాలు సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పసర సి.ఐ.పత్తిపాక దయాకర్, ఎస్. ఐ. తాజుద్దీన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా సి.ఐ. దయాకర్ మాట్లాడుతూ.. రాత్రి వేళల్లో ట్రాలీలకు రేడియం స్టిక్కర్లు లేకపోవడంతో వెనుక నుంచి వచ్చే వాహనాలు ఢీకొని ప్రమాదాలు, మరణాలు సంభవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో ట్రాలీలు కనిపించక ప్రాణనష్టం జరుగుతోందని తెలిపారు.ఈ నేపథ్యంలో మండలంలోని ట్రాక్టర్ యజమానులందరూ వెంటనే ట్రాలీల వెనుక, పక్క భాగాల్లో నాణ్యమైన రేడియం స్టిక్కర్లు అతికించాలని ఆదేశించారు. స్టిక్కర్లు అతికించిన అనంతరం పోలీస్ స్టేషన్లో తనిఖీ చేయించుకోవాలని సూచించారు.అంతేకాకుండా ట్రాక్టర్ ఓనర్లు, ట్రాక్టర్ నడిపే డ్రైవర్లు వారం రోజుల్లో డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని స్పష్టం చేశారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని, లైసెన్సు లేకుండా నడిపితే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. "ప్రజల ప్రాణాలు కాపాడటమే మా లక్ష్యం. రోడ్డు భద్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి" అని సి.ఐ. దయాకర్, ఎస్. ఐ. తాజుద్దీన్ పేర్కొన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్ను ప్రజల భద్రత దృష్ట్యా చేపట్టినట్లు వారు వెల్లడించారు.

## ఆదిరాల.ఉప్పలయ్య మృతి పట్ల ఘన నివాళులర్పించిన జంగా.రాఘవరెడ్డి

కాజిపేట్ మండల్ మే29(ప్రభాతవార్త)



వర్ధన్నపేట నియోజకవర్గం కాజీపేట మండలంలోని 64 డివిజన్ టేకులగూడెం గ్రామానికి చెందిన ఆదిరాల.ఉప్పలయ్య శుక్రవారం, మరణించగా, తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్,జంగా. రాఘవరెడ్డి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు., అనంతరం కుటుంబ సభ్యులను, పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ,నాయకులు,అనుచరులు,స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# డి సిల్టింగ్ పేరుతో భారీ స్కెచ్ డి సిల్టింగ్ రద్దు చేయాలి

**ఏజెన్సీ ప్రజల కన్నెర్ర**

**ప్రకృతి విధ్వంస చర్యలు ఆపాలి**

**సిపిఎం ధర్నా**



**వెంకటాపురం ప్రభాతవార్త** ప్రకృతి విధ్వంసానికి ఒడిగడుతున్న ఇసుకసురుల ఆగడాలను అడ్డుపట్ట వేయాలని ఏజెన్సీ ప్రజలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండ రవికుమార్ పిలుపునిచ్చారు. వెంకటా పురం మండల కేంద్రంలో డిసిల్టింగ్ రద్దు చేయాలని సిపిఎం ఆధ్వర్య ధర్నా చేపట్టారు. సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రాస్తారోకోకు తెలుగుదేశం, ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయి ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారి రవికుమార్ మాట్లాడారు. ములుగు జిల్లా ఏజెన్సీలో గోదావరి నదిలో ఇసుకను బడా బాబులకు దోచి పెట్టేందుకు సీతారామ ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ పేరుతో డీసిల్టు విధానం ప్రవేశపెట్టి సర్వే చేపట్టిందన్నారు. పర్యావరణ అనుమతులు లేవంటూ కోర్టునిలుపుదల చేసిన సీతారామ ప్రాజెక్టు పేరుతో ఏజెన్సీ మండలాల్లో గోదావరి నదిలో డీసిల్టు విధానానికి అధికారులు సర్వే చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అనుమతుల ముసుగులో భారీ యంత్రాలతో గోదావరి నది నుంచి విచ్చలవిడిగా ఇసుకను తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారన్నారు. గోదావరి నదీ నదీ పరివాహక ప్రాంతాన్ని దెబ్బతీస్తున్న డీసిల్టింగ్ విధానాన్ని తక్షణమే రద్దు చేయా లన్నారు. పోలవరం బ్యాక్ వాటర్ తో పెద్ద ఎత్తున ఏజెన్సీలో నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. డీసిల్టేషన్ పేరుతో భారీ యంత్రాలను రంగంలో తీసుకువచ్చి లక్షల కోట్ల ఇసుకను తరలించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. పర్యావరణ విద్వంసానికి వ్యతిరేకంగా ఈ ప్రాంతాన్ని కాపాడు కోవాలన్నారు. గోదావరి నది ధర్మాన్ని చీల్చి విధ్వంసానికి పాల్పడుతున్న బడా కాంట్రాక్టర్ల నేరాలను ప్రతిగడించాలన్నారు. డీసిల్టేషన్ పేరుతో భారీ యంత్రాలను రంగంలోకి తీసుకువచ్చి లక్షల కోట్ల ఇసుకను తరలించే ప్రయత్నం చేస్తుందన్నారు. గోదావరి ధ్వంసం చేయకుండా పర్యావరణానికి నష్టం వాటిల్లకుండా ఇసుకను తరలించే పద్ధతి కాకుండా పర్యా వరణాన్ని దెబ్బతీయని పద్ధతుల్లో ఇసుక రవాణా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఏజెన్సీ ప్రజల ఉపాధికి నష్టం కలగకుండా స్థానికంగా రిజిస్ట్రేషన్ అయిన గిరిజన సొసై టీలకు మాత్రమే ఇసుక తరలింపు తవ్వకాలు కేటాయించాలన్నారు. ఏజెన్సీ గిరిజన చట్టమైన పేసా చట్టాన్ని కేంద్రంలోని నరేంద్ర మోడీ, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు గౌరవించా లన్నారు. షెడ్యూల్లో గిరిజన చట్టాలను పర్యావరణాన్ని రక్షించాల్సి న బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. స్థానిక సొసైటీలను నిర్వీర్యం చేసి బడా కాంట్రాక్టర్లను తీసుకువచ్చి భారీ విధ్వంసానికి పాల్పడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఓ పక్క కర్రెగుట్టలు స్వాధీనం చేసుకొని అడవి మొత్తాన్ని ప్రైవేటు పరం చేశారని ఎద్దేవా చేశారు. గోదావరి నదిని విచ్ఛిన్నం చేసి డిసిల్టేషన్ పేరుతో గిరిజన సాగుములను ధ్వంసం చేసే ప్రయత్నం విరమించుకోవాలన్నారు. విధ్వంసకర పద్ధతిలో గోదావరి నదిలో డీసిల్టేషన్ నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. నేషనల్ గ్రీన్ టీబ్యూనల్ ఆదేశాలను గౌరవించాలన్నారు. ములుగు ఏజెన్సీలో డీజిల్టేషన్ విధానం రద్దు చేయకపోతే కలిసివచ్చే పార్టీలు, ప్రజా సంఘాలతో భారీ ఉద్యమం చేపట్టినట్లు హెచ్చరించారు. ఈ ఆందోళనలో కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్, దావుద్, పొదిళ్ల చిట్టిబాబు, సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు మండల నాయకులు చిట్టెం ఆదినారాయణ, కుమ్మరి శీను, తెలుగుదేశం పార్టీ నాయకులు లక్ష్మణరావు, పట్టాభి, సాంబం తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు బాలల అభివృద్ధికి గొడ్డలి పెట్టు

**పుత్తడి బొమ్మకు పుస్తెలు కాదు, పుస్తకాలు కావాలి, బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ సహకరించాలి. జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత.**

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం మే 29:** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో"బాల్య వివాహం – బతుకు ఆగం" నినాదంతో బాల్య వివాహాల నిర్మూలనపై బుధవారం ఐటీడీఏ ఏటూరునాగారం సమావేశ మందిరంలో వివాహాల నిర్వాహకులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారిణి ఈ.పి. ప్రేమలత అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు వెంకటాపురం మండలాలకు చెందిన పురోహితులు, ఖ్వాజీలు, పాస్టర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు, ఫ్లెక్సీ లు ముద్రించేవారు, క్యాటరింగ్ మరియు బ్యాండ్ మేళం నిర్వాహకులు పాల్గొనగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటీడీఏ అదనపు ప్రాజెక్టు అధికారి కున్రమ నాగో రావు హాజరై మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలల అభివృద్ధికి గొడ్డలిపెట్టు అని, బాల్య వివాహాలను అరికడితేనే బాల బాలికల భవిష్యత్తుకు భరోసా లభిస్తుందని, ఏజెన్సీ ఏరియాలో 100 శాతం బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కట్టుబడి ఉండాలని, తద్వారా అందరూ కలిసి సమిష్టిగా ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు . గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాల సమాచారం ముందుగా తెలిసే అవకాశం పురోహితులు, ఖ్వాజీలు, పాస్టర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు మొదలగువారికి ఎక్కువగా ఉంటుందని, వారు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి బాల్య వివాహాలను అడ్డుకోవాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి బాల్య వివాహాల నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలికల చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని, చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆరోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనలో అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, గ్రామస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారిణి ఈ.పి. ప్రేమలత మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే సామాజిక, ఆరోగ్య, కుటుంబ పరమైన దుష్ప్రభావాలను వివరించారు. బాల్య వివాహాలు ఒక్క వర్గానికే పరిమితం కావని, అన్ని వర్గాల్లోనూ జరుగుతున్నాయని పేర్కొన్నారు. బాల్య వివాహాల నిర్మూలనలో వయస్సు నిర్ధారణ అత్యంత కీలకమని, వివాహాల నిర్వహణకు ముందు వయస్సు నిర్ధారణ పత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. అంతకుముందు జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె. ఓంకార్ బాల్య వివాహ నిరోధక చట్టం–2006 పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు నిర్వహించినా, సహకరించినా, ప్రోత్సహించినా సదరు భాధ్యులకు 2 సం.లో వరకు జైలు శిక్ష, 1 లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని వివరించారు. వరుడిపై నేరం ఆధారంగా పి వో సి ఎస్ ఒకేసు కూడా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. చివరగా బాల్య వివాహ నిరోధక అధికారుల బాధ్యతలు, చట్టపరమైన నిబంధనలు తదితర అంశాలను వివరించారు. అనంతరం ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్ది, బాలలకు స్నేహపూర్వకంగా మార్చుటకు అంతా కట్టుబడి ఉంటామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్నవారికి బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై రూపొందించిన వాల్ పోస్టర్లు, కర పత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సిడిపిఓ ముత్తమ్మ, ఆరు మండలాల నుండి బాల్య వివాహ రహిత గ్రామ పంచాయతీలు గా ఎంపిక చేసిన గ్రామపంచాయతీల సర్పంచ్ లు, కార్యదర్శులు, విసిపిసి కన్వీనర్లు, అంగన్వాడీ టీచర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది కృష్ణవేణి, హరికృష్ణ, సంజీవ, సుమన్, జ్యోతి, రాజు, నరేష్, డిహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది, ఆరు మండలాల నుండి వచ్చిన పురోహితులు, ఖ్వాజీలు, పాస్టర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు, ఫ్లెక్సీ లు ముద్రించేవారు, క్యాటరింగ్ మరియు బ్యాండ్ మేళం నిర్వాహకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి

**ములుగు జే.ఏ. సి. డిమాండ్**

**6మెన్ కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి**

**: ములుగు జిల్లా కన్వీనర్ చాప బాబుదొర**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన కారులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ములుగు జిల్లా తెలంగాణ జేఏసీ డిమాండ్ చేసింది. శుక్రవారం గోవిందరావుపేట పి ఎస్ ఆర్ గార్డెన్‌లో జిల్లా స్థాయి తెలంగాణ ఉద్యమకారుల పోరం జేఏసీ సమావేశం జిల్లా కన్వీనర్ చాప బాబుదొర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యమకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అధికారిక 6మెన్ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. "తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం గుర్తించాలి. అమర వీరుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. జిల్లా కేంద్రాల్లో ఉద్యమకారులందరికీ 250 గజాల ఇంటి స్థలాలు ఇస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచారు. ఆ హామీని వెంటనే అమలు చేయాలి. అలాగే ఉద్యమకారులందరికీ రాష్ట్ర సమరయోధుల పెన్షన్ వర్తింపజేయాలి" అని బాబుదొర డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు నెమలి నర్సయ్య మాదిగ, ప్రజా సంఘాల జేఏసీ జిల్లా కన్వీనర్ ముంజల బిక్షపతి గౌడ్, కో ఆర్డినేటర్స్ కొత్త సుధాకర్ రెడ్డి, దబ్బా సుధాకర్ నాయక పోడ్, బూర నరేందర్ గౌడ్, జంపాల చంద్రశేఖర్, పిన్నింటి మధుసూదన్ రెడ్డి, పొలిటికల్ జేఏసీయూత్ కన్వీనర్ కత్తెరపల్లి భాస్కర్, తాడువాయి మండల జేఏసీ కన్వీనర్ పత్తి గోపాల్ రెడ్డి, కాకా సమ్మయ్య దొర, తక్కలపల్లి దేవేందర్ రావు, మిడుదుల వెంకన్న, ఏనుగురవీందర్ రెడ్డి, మద్దినేని త్యాగరాజు, బోనగాని సారయ్య గౌడ్, బండారి చంద్రయ్య, బానోతు గోపీచంద్, సనుగుండ్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

**మల్లంపల్లి, ప్రభాతవార్త:** ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలో ఉపాధి హామీ కూలీల సంక్షేమానికి గ్రామ సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. శుక్రవారం సుమారు 500 మంది ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. గ్రామ సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు ప్రతిరోజూ పనుల ప్రగతిని పరిశీలిస్తూ, కూలీల సమస్యలను తెలుసుకొని సంబంధిత ఉన్నతాధికారులకు తెలియజేస్తూ పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో కూలీలకు గరిష్ట వేతనం రూ.300 నుండి రూ.307 వరకు అందేలా ఫీల్డ్ అసిస్టెంట్లు, అధికారులను అప్రమత్తం చేస్తూ కూలీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసు కుంటున్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వ్యవ సాయానికి ఉపయోగపడే విధంగా కుంటల పూడిక తొలగింపు పనులను ఉపాధి హామీ ద్వారా ప్రారంభించారు. కూలీలకు ప్రతిరోజూ మోలిక వసతులు కల్పిస్తూ, ఎండ తీవ్రత దృష్ట్యా ఉదయం వేళల్లో పనులు ప్రారంభించి 10 గంటల లోపు ముగించుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో హెల్త్ మెడికల్ సెల్ వింగ్ చైర్మన్ డాక్టర్ రవిబాబు, జిల్లా జనరల్ సెక్రటరీ కాగితోజు దేవేంద్ర చారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ చిట్టి రెడ్డి రామ్ రెడ్డి, మర్జ రాజేశ్వరరావు, ల్యాద లక్ష్మణ్, ఫీల్డ్ అసిస్టెంట్ కొగిల శ్రీను, వార్డ్ మెంబర్ కొంగరి నరేందర్, దయ్యాల కవిత, చిన్నబోయిన కవిత, జింక వేణు, తాళ్లపల్లి సాంబయ్య పాల్గొన్నారు.



# ప్రజాపాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి

## చేతల్లో మాత్రం శూన్యం..

## చల్లా ధర్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే

**నడికూడ,మే 29(ప్రభత వార్త):**

రాష్ట్రంలో ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నా చేతల్లో మాత్రం శూన్యమే కనిపిస్తోందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు.!! శుక్రవారం పరకాల,నడికూడ మండలాలకు చెందిన సర్పంచులు, ఉపసర్పంచులతో కలిసి హనుమకొండలోని తన నివాసంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనుల దుస్థితి, పార్టీ పరిస్థితులపై ,సభ్యత్వ నమోదు కార్యక్రమంపై,ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన



తర్వాత రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడితప్పిందన్నారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు అంటూ ప్రజలకు పెద్ద ఎత్తున హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు వాటి అమలులో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రతిరోజూ కొత్త మాటలు చెబుతున్నారే తప్ప అభివృద్ధి కనిపించడం లేదన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలు అభివృద్ధి బాటలో నడిచాయని, పల్లె ప్రగతి, రైతుబంధు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలతో గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మారాయని గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామ పంచాయతీలకు నిధులు నిలిపివేసి సర్పంచులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు.గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధం, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి కనీస సౌకర్యాలు కూడా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం మాత్రం ప్రకటనలకే పరిమితమైందని మండిపడ్డారు. ప్రజాపాలన పేరుతో ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం అసలు ప్రజల సమస్యలపై కనీస చిత్తశుద్ధి చూపడం లేదన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపులతో ముందుకెళ్తోందని, ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం తప్ప రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రాబోయే రోజుల్లో ప్రజలే ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని చల్లా ధర్మారెడ్డి గారు హెచ్చరించారు.కేంద్రప్రభుత్వం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై అప్రమత్తంగా ఉండాలని,పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీశ్రేణులు బాధ్యతగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పరకాల, నడికుడ మండలాల బిఆర్ఎస్ సర్పంచులు,ఉప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.




# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు మోలిక వసతులు కల్పించాలి

## కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

## గూడూరు, కమలాపూర్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించిన కలెక్టర్

కమలాపూర్: ప్రభాత వార్త.



డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాల్లో పెండింగ్‌లో ఉన్న పనులన్నీ వెంటనే పూర్తి చేసి, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి మోలిక వసతులను యుద్ధప్రాతిపదికన కల్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ కమలాపూర్ మండలంలోని గూడూరు, కమలాపూర్ గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి బ్లాకును క్షుణ్ణంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఇళ్ల నిర్మాణ నాణ్యత, మిగిలిపోయిన మరమ్మతు పనులు, మోలిక సదుపాయాల కల్పనపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ ఇళ్లను లబ్ధిదారులకు త్వరగా అప్పగించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. చిన్నచిన్న మరమ్మతు పనులు, పెయింటింగ్, తలుపులుకిటికీల బిగింపు వంటి పనుల్లో జాప్యం చేయకుండా వెంటనే పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా లబ్ధిదారులు గృహప్రవేశం చేసేనాటికి తాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్, డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రోడ్లు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేలా చూడాలని గృహ నిర్మాణ శాఖ, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.పెండింగ్ పనుల పురోగతిపై ప్రతిరోజూ తనకు నివేదిక అందించాలని, కలెక్టర్ ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో గూడూరు సర్పంచ్ వనజ కళాధర్, కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధార్థ నాయక్, డీఆర్డీవో మేన శ్రీను, ఎంపీడీవో బాబు, తహసీల్దార్ సురేష్ కుమార్, ఎంపీ ఓ చేతన్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, జ్యోతి,తో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ ఆదేశాలతో అధికారులు పనులు వేగవంతం చేసేందుకు సిద్ధమయ్యారు.

# కమలాపూర్‌లో బి.ఆర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

## అంబేద్కర్ బాటలో నడుస్తామన్న అధ్యక్షుడు సురేష్

కమలాపూర్: ప్రభాత వార్త.



కమలాపూర్‌లో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ యువజన సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు బొల్లంపల్లి షడ్రక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో అధ్యక్షుడిగా గాజుల సురేష్, ప్రధాన కార్యదర్శిగా పుల్ల సురేష్, ఉపాధ్యక్షుడిగా కొలుగూరి రాము, కార్యదర్శిగా మాట్లా మహేశ్వర్, కోశాధికారిగా కొలుగూరి హవీష్‌లతో పాటు 8 మంది కార్యవర్గ సభ్యులను నియమించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు గాజుల సురేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జిల్లా నాయకత్వానికి, మండల సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలే తమకు మార్గదర్శకమని, ఆయన చూపిన బాటలోనే నడుస్తూ దళిత, బహుజన యువత హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. మండలంలోని ప్రతి గ్రామంలో యువతను చైతన్యపరిచి, విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు.త్వరలోనే మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన శాఖలు ఏర్పాటు చేసి సంఘాన్ని క్షేత్రస్థాయిలో పటిష్టం చేస్తామని అన్నారు. “అంబేద్కర్ సిద్ధాంతాలను గడపగడపకు తీసుకెళ్లడం, యువతలో ఆత్మగౌరవాన్ని నింపడం, సామాజిక అసమానతలపై నిరంతరం గళమెత్తడం మా ప్రధాన లక్ష్యం“ అని గాజుల సురేష్ పేర్కొన్నారు. జిల్లా నాయకత్వం సూచనల మేరకు యువత సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.

# వడదెబ్బతో వృద్ధురాలు మృతి

**హసన్ పర్తి, మే 29, ప్రభాతవార్త**



.గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి కి చెందిన గడ్డం లలిత(90) ఎండ తీవ్రతను తట్టుకోలేక శుక్రవారం సాయంత్రం మృతి చెందింది. గత నాలుగు రోజులుగా ఎండలు మండిపోతుండడంతో తీవ్రతను తట్టుకోలేక గడ్డం లలిత మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలికి భర్త ,ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ పరంగా మృతురాలి కుటుంబ సభ్యుల నాదుకోవాలని స్థానిక నాయకులు కోరారు.

# ఆల్ ఇండియా ఆర్ట్స్ అండ్ కల్చర్ పోటీలో ది టెంపుల్ డాన్స్ విద్యార్థుల ప్రతిభ

## యూత్ కూచిపూడి విభాగంలో

## తొలి బహుమతి సాధించిన సంజనా రెడ్డి

**29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



పుణేలో నిర్వహించిన అఖిల భారతీయ సంస్కృతి సంఘ్ ఆధ్వర్యంలోని మే 23 నుండి 27 వరకు నిర్వహించిన ఆల్ ఇండియా ఆర్ట్ కల్చర్ పోటీలలో హనుమకొండ బాలసముద్రంలోని“ ది టెంపుల్ డాన్స్ ” విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుకుని ఘన విజయాలను సాధించారు. ప్రముఖ నృత్య గురువు హిమాన్సీ కత్రగడ్డ శిష్యులు వివిధ విభాగాల్లో అద్భుత ప్రదర్శనలతో పలు బహుమతులు కైవసం చేసుకొని సంస్థకు కీర్తి తెచ్చారు. యూత్ కూచిపూడి విభాగంలో సాయి సంజన రెడ్డి తొలి బహుమతి సాధించగా, అనన్య రెడ్డి కన్సొలేషన్ బహుమతి పొందింది. మైనర్ కూచిపూడి విభాగంలో వామిక తొలి బహుమతి సాధించగా, సబ్ జూనియర్స్ కూచిపూడి విభాగంలో ఆరాధ్య మొదటి స్థానం దక్కించుకుంది. జూనియర్స్ కూచిపూడి విభాగంలో ఆరుషి, చాన్విత, స్వాతిని శ్రీ, శ్రీనిధి ద్వితీయ బహుమతులు అందుకోగా, వరుణిక తృతీయ బహుమతి సాధించింది. సీనియర్స్ కూచిపూడి విభాగంలో అనీశ్రిత రెడ్డి, యజ్ఞశ్రీ అల్లా, త్రిపుర తొలి బహుమతులు గెలుచుకోగా, లక్షీ ్మ ప్రహర్షిత కన్సొలేషన్ ప్రైజ్ అందుకుంది. అదేవిధంగా, కూచిపూడి గ్రూప్ సీనియర్స్ విభాగంలో“ ది టెంపుల్ డాన్స్” బృందం తొలి బహుమతి సాధించి ప్రత్యేక గుర్తింపు పొందింది.ఈ సందర్భంగా ది టెంపుల్ డాన్స్ స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులను నగరం లో ఉన్న ప్రముకులు తమ అభినందనలు తెలియజేసారు.



# అర్ధరాత్రి వరకు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

**ఆత్మకూరు, ప్రభాత వార్త మే 29:**



ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి 10:30 గంటల తర్వాత దుకాణాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు సీఐ హెచ్చరించారు. ఈ మేరకు గురువారం గూడెపాడు సెంటర్లోని వివిధ షాపులకు నోటీసు జారీ చేశారు.కొన్ని షాపులు అనుమతించిన సమయం దాటిన తర్వాత కూడా తెరిచి ఉంచడం వల్ల ప్రజలకు అసౌకర్యం, శాంతి భద్రతలకు భంగం కలుగుతోందని పోలీసులు తెలిపారు. దీంతో అన్ని దుకాణ యజమానులు రాత్రి 10:30 గంటల లోపే షాపులు మూసివేయాలని ఆదేశించారు.అదేవిధంగా షాపుల వద్ద క్రమశిక్షణ పాటించడం, రోడ్లపై అడ్డంకులు లేకుండా చూడడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆత్మకూరు ఎస్హెచ్ఓ స్పష్టం చేశారు.

# కమలాపూర్‌లో అగ్ని ప్రమాద స్థలాలను పరిశీలించిన కాంగ్రెస్ ఇంచార్జి

## నష్టం వెంటనే అంచనా వేయండి

## అధికారులకు ఆదేశం

## వరి కొయ్యలు కాల్చొద్దు

## రైతులకు వొడితల ప్రణవ్ విజ్ఞప్తి

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్: మండల పరిధిలో ఇటీవల ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైన ప్రాంతాలను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ శుక్రవారం సందర్శించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కాలిపోయిన తాటి చెట్లను ఆయన స్వయంగా పరిశీలించారు.ప్రమాదం జరిగిన



విషయం తెలియగానే అధికారులకు ఫోన్ చేసి నష్టాన్ని తక్షణమే అంచనా వేయాలని ఆదేశించినట్లు ప్రణవ్ తెలిపారు. ఈ సందర్భంగా బాధిత గౌడ కుటుంబాలను కలిసి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తాటి చెట్లు పూర్తిగా కాలిపోవడంతో జీవనాధారం కోల్పోయిన కల్లుగీత కార్మికులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అన్ని విధాలా ఆదుకుంటామని బాధితులకు భరోసా ఇచ్చారు.అనంతరం రైతులతో మాట్లాడుతూ, వరి కొయ్యలను పొలాల్లోనే కాల్చడం వల్ల పర్యావరణానికి హాని కలగడంతో పాటు పక్కనే ఉన్న తాటి వనాలు, ఇళ్లకు నిప్పు అంటుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రైతులకు అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.సంఘటన స్థలం నుంచే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన ప్రణవ్, నష్టం అంచనా నివేదికను వేగంగా ప్రభుత్వానికి పంపి బాధితులకు తక్షణ పరిహారం అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంట వ్యర్థాలను కాల్చొద్దు రైతులకు వ్యవసాయ శాఖ విజ్ఞప్తి

కాజీపేట్ మండల్ మే29(ప్రభాతవార్త)

ఖాజీపేట మండలం టేకులగూడెం గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్. ఏడిప ఆదిరెడ్డి, ఏవో సంతోష్, ఏఈఓ లు రైతులకు అవగాహన.కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ,నేల ఆరోగ్యంపై పంట వ్యర్థాలను కాల్చడం వల్ల కలిగే ప్రభావం పంట కోత తర్వాత పొలంలో,మిగిలిపోయిన వరి,లేదా మొక్కజొన్న గడ్డి వంటి పంట అవశేషాలను తగలబెట్టడాన్నే పంట వ్యర్థాలను కాల్చడం అంటారు. ఇది పొలాలను త్వరగా శుభ్రం చేయడానికి ఒక మార్గం అయినప్పటికీ, నేల ఆరోగ్యం మరియు పర్యావరణంపై దీనికి అనేక హానికరమైన ప్రభావాలు ఉన్నాయి. నేల ఆరోగ్యంపై ప్రధాన ప్రభావాలు సేంద్రియ పదార్థం నష్టం కాల్చడం వల్ల పంట వ్యర్థాలలో ఉండే విలువైన సేంద్రియ కార్బన్ నశిస్తుంది. నేలలోని సేంద్రియ పదార్థం వీటికి అవసరం నేల సారవంతం నీటి నిలుపుదల మంచి నేల నిర్మాణం సూక్ష్మజీవుల కార్యకలాపాలు ఫలితం నేల సారహీనంగా మారి, క్షీ ణతకు ఎక్కువగా గురవుతుంది. ప్రయోజనకరమైన సూక్ష్మజీవుల నాశనం కాల్చడం వల్ల ఏర్పడే అధిక ఉష్ణోగ్రతలు వీటిని చంపుతాయి: ప్రయోజనకరమైన బ్యాక్టీరియా శిలీంధ్రాలు వానపాములు ఇతర నేల జీవులు ఈ జీవులు వీటికిసహాయపడతాయి పోషకాల చక్రం నత్రజని స్థాపన సేంద్రియ పదార్థాల విచ్ఛిన్నం ఫలితం జీవ కార్యకలాపాలు తగ్గి, నేల ఉత్పాదకత క్షీ ణిస్తుంది. పోషకాల నష్టం కాల్చడం



వల్ల ప్రధాన పోషకాల నష్టం జరుగుతుంది: నత్రజని (ఎన్) !! ఎక్కువగా వాతావరణంలోకి ఆవిరైపోతుంది గంధకం (ఎస్) !! వాయువుల రూపంలో నష్టపోతుంది ఫాస్ఫరస్ (పి)పొటాషియం(కె) పాక్షి కంగా నష్టపోతాయి దీనివల్ల రసాయన ఎరువులపై ఆధారపడటం పెరుగుతుంది.నేల నిర్మాణంలో క్షీ ణత పదేపదే కాల్చడం వల్ల నేల కణాల కలయిక తగ్గుతుంది నేల గట్టిగా, కుదించుకుపోతుంది కోత ప్రమాదం పెరుగుతుంది ఫలితం వేర్ల పెరుగుదల సరిగా ఉండదు నీరు భూమిలోకి ఇంకడం తగ్గుతుంది. తేమ నిలుపుదల తగ్గడం పంట అవశేషాలు సాధారణంగా మల్చ్‌గా పనిచేసి తేమను నిల్వ చేస్తాయి. కాల్చిన తర్వాత నేల త్వరగా ఆరిపోతుంది బాష్పీభవనం పెరుగుతుంది నీటిపారుదల అవసరం పెరుగుతుంది.నేల ఉష్ణోగ్రత పెరగడం కాల్చిన పొలాలలో తరచుగా ఇవి జరుగుతాయి ఆకస్మిక ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులు నేల ఉపరితల జీవావరణానికి నష్టం ఇది విత్తనాల మొలక మరియు వేర్ల అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. పర్యావరణ ప్రభావాలు పంట గడ్డి కాల్చడం వల్ల ఈ క్రిందివి కూడా కలుగుతాయి వాయు కాలుష్యం పొగమంచు ఏర్పడటం గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలు మానవ శ్వాసకోశ సమస్యలువిడుదలయ్యే ప్రధాన వాయువులు కార్బన్ డయాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్,పంట గడ్డి కాల్చడానికి మెరుగైన ప్రత్యామ్నాయాలు సుస్థిరమైన పంట అవశేషాల నిర్వహణ పద్ధతులు మల్చింగ్ పంట అవశేషాలను పొలం ఉపరితలంపైనే వదిలివేయండి. కంపోస్టింగ్ పంట అవశేషాలను సేంద్రియ ఎరువుగా మార్చండి. మట్టిలో కలపడం సేంద్రియ పదార్థాన్ని మెరుగుపరచడానికి పంట అవశేషాలను మట్టిలో కలపండి. హ్యాపీ సీడర్/సూపర్ సీడర్ వాడకం పంట అవశేషాలను కాల్చకుండా విత్తనాలు వేయడానికి అనుమతిస్తుంది. బయోడీకంపోజర్ స్ప్రేలు పంట అవశేషాల కుళ్ళిపోవడాన్ని సహజంగా వేగవంతం చేస్తాయి. ముగింపు పంట గడ్డి కాల్చడం స్వల్పకాలంలో సమయం శ్రమను ఆదా చేసినప్పటికీ, ఇది నేల సారవంతాన్ని, సూక్ష్మజీవుల జీవితాన్ని దీర్ఘకాలిక వ్యవసాయ సుస్థిరతను తీవ్రంగా దెబ్బతీస్తుంది. పంట అవశేషాల నిర్వహణ పద్ధతులను పాటించడం వల్ల నేల ఆరోగ్యం, పంట ఉత్పాదకత పర్యావరణ నాణ్యతమెరుగుపడతాయి.జిల్లా వ్యవసాయ అధికారీ హన్మకొండ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్. ఏడిప ఆదిరెడ్డి, ఏవో,సంతోష్, ఏఈఓ లు సంధ్య,భరత్, పిఎసిఎస్,ఇంచార్జ్, రాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నూతన బిషప్ కి శుభాకాంక్షలు తెలియజేసిన,ఎమ్మెల్యే,నాయిని.రాజేందర్ రెడ్డి

కాజీపేట్ మండల్ మే29(ప్రభాతవార్త)



కాజీపేట ఫాతిమా నగర్‌లోని నివాసంలో గురువారం ఇటీవల నూతనంగా వరంగల్ కేథలిక్ డయాసిస్ పీఠాధిపతిగా ఎన్నికైన బిషప్ దుర్గింపుడి.విజయపాల్ రెడ్డి ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ,శాసనసభ్యులు,నాయిని.రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వరంగల్ డయాసిస్ అభివృద్ధితో పాటు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, మానవతా విలువల పరిరక్షణలో ఆయన సేవలు మరింత ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో ఫాదర్ కొమ్మారెడ్డి జోసెఫ్ రెడ్డి, గంగారపు.అనూ కిరణ్, నారాయణరెడ్డి, మాజీ కార్పొరేటర్ అబూబకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రవణ్, ఏనుగుల రాంప్రసాద్, ఎస్.కె. అమర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆరురి సాంబయ్య, మట్టెడ కుమార్, డివిజన్ అధ్యక్షులుమల్లారెడ్డి,రవి, కరణ్,తదితరులు పాల్గొన్నారు.

## మడికొండ మెట్టుగుట్ట చైర్మన్,తల్లి మృతి పట్ల సంతాపం తెలియజేసిన జంగా.రాఘవరెడ్డి

కాజీపేట్ మండల్ మే29(ప్రభాతవార్త)

మడికొండ మెట్టుగుట్ట చైర్మన్ శ్రీ పెయిడిపాల రఘుచందర్ తల్లి ఇటీవల మరణించగా,వారి కుటుంబ సభ్యులను ఈ రోజు తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్, చైర్మన్,జంగా. రాఘవరెడ్డి, మర్యాదపూర్వకంగా, పరామర్శించారు.జంగా.రాఘవరెడ్డి,రఘుచందర్ ని కలిసి వారి తల్లి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఆ భగవంతుడు మృతురాలి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అనుచరులు,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



వరంగల్ వార్త

## అర్ధరాత్రి వరకు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

ఆత్మకూరు, ప్రభాత వార్త మే 29:



ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి 10:30 గంటల తర్వాత దుకాణాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు సీఐ హెచ్చరించారు. ఈ మేరకు గురువారం గూడెపాడు సెంటర్లోని వివిధ షాపులకు నోటీసు జారీ చేశారు.కొన్ని షాపులు అనుమతించిన సమయం దాటిన తర్వాత కూడా తెరిచి ఉంచడం వల్ల ప్రజలకు అసౌకర్యం, శాంతి భద్రతలకు భంగం కలుగుతోందని పోలీసులు తెలిపారు. దీంతో అన్ని దుకాణ యజమానులు రాత్రి 10:30 గంటల లోపే షాపులు మూసివేయాలని ఆదేశించారు.అదేవిధంగా షాపుల వద్ద క్రమశిక్షణ పాటించడం, రోడ్లపై అడ్డంకులు లేకుండా చూడడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆత్మకూరు ఎస్హెచ్ఓ స్పష్టం చేశారు.

## సుదనపల్లి గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు

### 10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు

హసన్ పర్తి, మే 29, ప్రభాతవార్త.

హసన్ పర్తి మండలం పరిధిలోని సుదనపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.10 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు అంగన్‌వాడీ భవనాన్ని శుక్రవారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామాల్లో మెరుగైన మౌలిక వసతుల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి రహదారులు, విద్యా, ఆరోగ్య, సంక్షేమ రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.సుదనపల్లిలో నిర్మించిన సీసీ రోడ్డు వలన గ్రామ ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని అన్నారు. అలాగే నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనం ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు మెరుగైన సేవలు అందే అవకాశం కలుగుతుందని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు, ప్రాథమిక విద్యా బోధనకు అనుకూలమైన వాతావరణం కల్పించడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ప్రజలకు అవసరమైన ప్రతి అభివృద్ధి పనిని దశలవారీగా పూర్తి చేస్తూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆకారపు లక్షి ్మ లింగస్వామి, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి ,ఉప సర్పంచ్ ఆళ్ల దేవేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజు, నరేష్ మండల పార్టీ అధ్యక్షుడు పొరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి తో పాటు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు, ఐసిడిఎస్ అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు, యువకులు, పాల్గొన్నారు.



# సురక్షిత మాతృత్వానికి సమయానుకూల సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

సురక్షిత మాతృత్వానికి సమయానుకూలసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహిళా సంక్షేమ వారోత్సవాల కింద ఎర్లీ చైల్డ్ హుడ్ ఎడ్యుకేషన్ (బలమైన బాల్యానికి వేయి మెట్లు) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్, డీడబ్ల్యూఓ బెన్షాలోంతో కలిసి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణకోసం ముందస్తు నమోదు, క్రమబద్ధమైన ఏఎన్‌సీ పరీక్షలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. గర్భిణీల ఆరోగ్య పరిస్థితిని సమగ్రంగా పర్యవేక్షించేందుకు ప్రారంభదశ నుంచే నమోదు ప్రక్రియను ఖచ్చితంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం మెరుగుపడేందుకు ప్రతీకుటుంబం పోషణ సంరక్షణ స్తంభాలు" తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మొదటి వెయ్యిరోజులు శిశువు ఎదుగుదలకు అత్యంత కీలకమని, ఈ సమయంలో సరైన పోషణ, పరిశుభ్రత, సంరక్షణ ఎంతో అవసరమన్నారు. అనంతరం మహిళా సంక్షేమ వారోత్సవాల కింద ఎర్లీ చైల్డ్ హుడ్ ఎడ్యుకేషన్ (బలమైన బాల్యానికి వేయిమెట్లు) పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓలు మనమ్మ, విజయ చంద్రిక, శోభారాణి, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, గర్భిణీ మహిళలు, వారికుటుంబ సభ్యులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు విక్రయాలపై ప్రత్యేక నిఘా

**- టాస్క్‌ఫోర్స్ ద్వారా సంయుక్త తనిఖీలు చేపట్టాలి**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రపంచ పొగాకు వ్యతిరేకదినోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లాకలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఈనెల 31న నిర్వహించనున్న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా చేపట్టే కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ ప్రజల్లో పొగాకు వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గుట్కా, ఇతరపొగాకు ఉత్పత్తుల నియంత్రణచట్టం (కోట్పాయాక్ట్) అమలుపై ప్రత్యేకదృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు తదితర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా, మండల, గ్రామస్థాయిలో టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఈ కమిటీల ద్వారా సంబంధిత శాఖలు సంయుక్తంగా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. పొగాకురహిత సమాజమే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని కలెక్టర్ స్పష్టంచేశారు. సమావేశంలో డీఎంహెచ్ఓ మల్లికార్జునరావు, డిపిఓ వెంకట్‌రెడ్డి, డీఏఓ అంబికాసోనీ, డీఆర్డీఓ భాస్కర్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ ఇతర శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సంగీత ప్రపంచంలో జనగామ విద్యార్థుల సరికొత్త రికార్డు..!

**- హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఆధ్వర్యంలో సరికొత్త చరిత్ర**
**- అంతర్జాతీయ వేదికపై మెరిసిన జాసన్ హాజెలెల్పోని**

**జనగామ టౌన్, మే 29 ప్రభాతవార్త :**




సంగీత ప్రపంచంలో జనగామ విద్యార్థులు సరికొత్త ప్రపంచరికార్డు సృష్టించి జిల్లాకీర్తిని



అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. హైదరాబాద్ వేదికగా జరిగిన ప్రతిష్టాత్మక కీబోర్డ్ ప్రదర్శనలో జనగామకు చెందిన ఇద్దరుచిన్నారులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకున్నారు. ఈ అద్భుత ఘనత సాధించిన విద్యార్థులను అభినందిస్తూ శుక్రవారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని విక్టరీ ఆడిటోరియం ప్రాంగణంలో ఘనంగా అచీవర్స్ మీట్ నిర్వహించారు.

**- 22దేశాల పోటీని తట్టుకుని..:**

గత ఫిబ్రవరి 2న హైదరాబాద్‌లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఒక బృహత్తర కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ప్రపంచవ్యాప్తంగా 22 దేశాల నుండి సుమారు 2వేలమంది కీబోర్డ్ వాయిద్యకారులు పాల్గొన్నారు. అందరూ కలిసి ఏకధాటిగా గంటపాటు ఆగకుండా కీబోర్డ్ వాయించి సరికొత్త రికార్డు నెలకొల్పారు. ఈ మహాప్రదర్శనలో అత్యంత ప్రతిభ కనబరిచిన 777మంది విద్యార్థులను గిన్నిస్ రికార్డుకు ఎంపికచేయగా, అందులో జనగామ చిన్నారులు నిలవడం విశేషం.

**- ఇద్దరు తోబుట్టువుల అద్భుత ప్రతిభ..:**

జనగామ పట్టణానికి చెందిన బైరపాక అజయ్‌కుమార్ -పవిత్ర దంపతుల కుమారుడు జాసన్, కుమార్తె హాజెలెల్పోని ఈరికార్డు సాధించిన వారిలో ఉన్నారు. వీరిద్దరూ స్థానిక ఏకశిలస్కూల్‌లో వరుసగా 6వ తరగతి, 3వతరగతి చదువుతున్నారు. హల్లెల్ మ్యూజిక్‌స్కూల్‌లో శిక్షణపొందిన ఈ ఇద్దరు తోబుట్టువులు తమ అద్భుతమైన కీబోర్డ్ ప్రతిభతో గిన్నిస్ సర్టిఫికేట్లను సొంతం చేసుకున్నారు.

**- నిర్వాహకుల చేతుల మీదుగా సన్మానం..:**

గచ్చిబౌలి విక్టరీ ఆడిటోరియంలో జరిగిన అచీవర్స్ మీట్‌లో హల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు అగస్టిన్ దండింగి ముఖ్యఅతిథిగా విచ్చేసి, ప్రతిభచాటిన విద్యార్థులకు గిన్నిస్ వరల్డ్‌రికార్డ్ అధికారిక సర్టిఫికేట్లను స్వయంగా అందజేశారు. వారి భవిష్యత్తుకు మరిన్ని విజయాలు అందాలని




ఆయన ఆకాంక్షించారు.

**- వెల్లువెత్తుతున్న అభినందనలు..:**

అంతర్జాతీయ వేదికపై గిన్నిస్‌రికార్డు సాధించి జనగామ పేరును నిలబెట్టిన విద్యార్థులు జాసన్, హాజెలెల్పోనిలను ఏకశిలస్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, పలువురు ప్రజాప్రతినిధులు స్థానిక ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు. ఇంత చిన్నవయస్సులోనే ప్రపంచరికార్డు సాధించడంపట్ల చిన్నారుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

జనగామ వార్త



# పాలీసెట్ సర్టిఫికేట్ వెరిఫికేషన్ ప్రారంభం



**జనగామ, మే 29 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో మొదటి రోజు శుక్రవారం పాలీసెట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభమైంది. ఈసందర్భంగా సుమారుగా 93మంది విద్యార్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.శ్రీనివాస్ తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియలో చీఫ్ వెరిఫికేషన్ ఆఫీసర్ జె.శ్రీదేవీ, వెరిఫికేషన్ ఆఫీసర్ డాక్టర్ తి.రవీందర్ నాయక్, సిస్టం అడ్మినిస్ట్రేషన్ టి.కరుణాకర్, జి.కల్పనా, ఆర్.కుమారస్వామి, వై.కళావతి, సుజాత, కుమార్ పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి

**నర్మెట, మే 29 ప్రభాతవార్త :**



నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని తహసిల్దార్ వెంకట రామానుజచార్యులు, ఏవో అక్కిరెడ్డి కరుణాకర్ రెడ్డి తెలిపారు. టాస్క్‌ఫోర్స్ కమిటీలో భాగంగా శుక్రవారం మండలం లోని వ్యవసాయ ఆధారిత ఇన్‌పుట్ డీలర్ల షాపులను మండల వ్యవసాయఅధికారి, మండల రెవెన్యూఅధికారి, పోలీస్‌శాఖ బృందం ఆధ్వర్యంలో తనిఖీ చేపట్టారు. డీలర్లు వ్యవసాయశాఖ నిర్ణయించిన మేరకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అందించాలని తెలియజేశారు. హెర్బిసైడ్ తొలేరేంట్ (హెచ్‌టి పత్తి విత్తనాలు మండలంలో ఎవరు విక్రయించిన విత్తనచట్టం క్రింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుండి సబ్సిడీలో భాగంగా వచ్చిన పచ్చిరొట్ట విత్తనాల (జిలుగ విత్తనాలు) అమ్మకాలను పర్యవేక్షించారు. రైతులు ఆగ్రోస్ రైతు సేవకేంద్రం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం, నర్మెటకేంద్రంలో అందుబాటులో ఉన్న పచ్చిరొట్ట విత్తనాల ను రైతులు తీసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భూసారాన్నిపెంచుకోవాలని సూచించారు. వారివెంట ఎమ్మారై సాయిబాబా ఫర్టిలైజర్‌షాప్ యజమానులు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పాలీసెట్ కౌన్సెలింగ్ ప్రారంభం

**ఎడ్యుకేషన్ కేయూ, మే 29 ప్రభాతవార్త :**



రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన పాలీసెట్ అడ్మిషన్ ప్రక్రియలో భాగంగా రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ కార్యక్రమం హన్మకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ప్రారంభించి విద్యార్థికి అడ్మిషన్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులలో ప్రవేశాల కోసం కౌన్సిలింగ్ ప్రక్రియ జూన్ 1వరకు కొనసాగుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్‌కోసం వచ్చే విద్యార్థులు అవసరమైన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు వెంట తీసుకొని రావాలని సూచించారు. అడ్మిషన్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసుకోవాలని విద్యార్థులకు ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ లబ్ధిదారులకు ముఖ గుర్తింపు

నర్సంపేట,మే 29,ప్రభాతవార్త

పట్టణ పరిధిలోని 26వ డివిజన్ శివనగర్ జయశ్రీ టాకీస్ వెనుక గల జి.ఆర్.గార్డెన్‌లో శుక్రవారం ఆసరా పెన్షన్ లబ్ధిదారుల ఫేస్ రికగ్నైజేషన్ (ముఖ గుర్తింపు),ఆధార్ అథెంటికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానిక కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని వృద్ధులు,వితంతువులు,వికలాంగులు,ఒంటరి మహిళలు,బిడి కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వార్డ్ ఆఫీసర్,బిల్ కలెక్టర్లు ప్రత్యేక యాప్ ద్వారా లబ్ధిదారుల ఫోటోలను సేకరించి,ఆధార్ వివరాలను అనుసంధానం చేశారు.ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు జరిగిన ఈ ప్రక్రియలో



లబ్ధిదారులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డులతో పాల్గొని బయోమెట్రిక్,ఫేస్ అథెంటికేషన్ పూర్తి చేసుకున్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆసరా పెన్షన్లు క్రమం తప్పకుండా అకౌంట్లలో జమ కావాలంటే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ అథెంటికేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు.లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని,ఈ ప్రక్రియ పూర్తి కాని పక్షంలో పెన్షన్ నిలిపివేయబడే అవకాశం ఉన్నందున డివిజన్ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ తెలిపారు.ఈ యొక్క అవకాశాన్ని పట్టణంలోని ప్రతి ఒక్కరు జూన్ 15వ తేదీ లోగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు,డివిజన్ ముఖ్య నాయకులు వేల్పుల కన్నయ్య,నాడెం రామకృష్ణ,గుండబోయిన శివకోటి,దోనాల రవి,ఇరగదిన్ల పెంచలయ్య,మార్త శంకర్,మండల సత్యనారాయణ,మండల సంతోష్,సంఘ రమేష్,ప్రజలు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నర్సంపేట,మే 29,ప్రభాతవార్త

ఐసిడిఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అధికారి శ్రీనివాస్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నర్సంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో నర్సంపేట ప్రాజెక్టు సిడిపిఓ మధురిమ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.మహిళా భద్రత వారోత్సవాలలో భాగంగా శుక్రవారం బంగారు బాల్యానికి 1000 మెట్లు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధికారి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు,ప్రభుత్వానికి వారదులుగా ఉంటూ ఐసిడిఎస్,వైద్యశాఖలు రెండు కళ్లుగా పనిచేస్తున్నాయని,ఇకముందు కూడా ఇలాగే కొనసాగించాలని తెలిపారు.తల్లి బిడ్డల సంక్షేమానికి, ప్రతి కుటుంబంలో ఒక వ్యక్తిగా ఉంటూ సేవలు అందించాలని కోరారు.రెండు శాఖలు సమన్వయం చేసుకుంటూ ముందుకు



సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి డా.శావణ్ హాజరై మాట్లాడుతూ ప్రతి బిడ్డ పెరుగుదలలో ఎలాంటి అపోహలు ఉన్నా నన్ను సంప్రదించాలని,వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో అందేటట్లు అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.నర్సంపేట ప్రాజెక్ట్ సిడిపిఓ మధురిమ మాట్లాడుతూ మహిళా భద్రత వారోత్సవాలలో భాగంగా ఈరోజు బంగారు బాల్యానికి 1000 మెట్లు అనే అంశంపై ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని,అంగన్వాడి కేంద్రంలో గర్భిణిగా నమోదైనప్పటినుండి తల్లి ఆరోగ్యంతో పాటు బిడ్డ ఆరోగ్య ఎదుగుదల కోసం అవగాహన కల్పిస్తున్నామని దీనిని ప్రతి ఒక్క తల్లి ఉపయోగించుకోవాలని కోరారు.ప్రతి ఇంట్లో బాల్యారంభ దశ నుండే పిల్లల ప్రతి అవసరాలను తల్లిదండ్రులు దగ్గరుండి చూసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ రాష్ట్రఅధ్యక్షురాలు నల్లభారతి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా జరిగిన కార్యక్రమాలలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు అని తెలుపుతూ అంగన్వాడీ కేంద్రాలు అమ్మఒడితో సమానమని,అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే సర్వీస్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ జ్యోతి,డా.శ్రావణ్,ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ అరుణ,పారిజాతం,రఘునీ రాణి,ఏఎన్ఎంలు కవిత, రాజమణిలు, నల్లా భారతి,గుడ్.రాధ,శిరీష,రమాదేవి,అంగన్వాడీ టీచర్స్,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలి

నర్సంపేట,మే 29,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలు సాధారణ, మధ్య తరగతి వర్గాల విద్యార్థుల వద్ద నుండి రకరకాల పేరిట అధిక ఫీజులు వసూలు చేస్తూ, విద్యారంగాన్ని పూర్తిగా వ్యాపారమయంగా మార్చి వేస్తున్నాయని పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రభుత్వ విద్య వ్యవస్థను బలోపేతం చేస్తూ,ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రిస్తూ సమగ్ర చట్టం రూపొందించి పగడ్బందీగా అమలు చేయాలని కోరుతూ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో




విద్యార్థులు,యువత,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ మద్దతు తెలిపారు.విద్య భావి భారత పౌరుల హక్కు అని,పేద,మధ్యతరగతి విద్యార్థులకు విద్యా అందుబాటులో ఉండేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని పాల్గొన్నవారు కోరారు.ఈ సందర్భంగా బి.నరసింహరావు మాట్లాడుతూ అధికారంలో ఉన్న ప్రభుత్వాలు శ్రీ చైతన్య,నారాయణ విద్యాసంస్థలు ఇచ్చే ఎలక్ట్రోరల్ బాండ్స్‌కు అలవాటు పడ్డాయని,ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల నుండి కోట్ల రూపాయల ఫండ్స్ వసూలు చేస్తున్నాయని,ఈ క్రమంలోనే ఫీజులను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావట్లేదని ఆక్షేపించారు.రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలే ప్రభుత్వాలను శాసిస్తున్నాయని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో పిడి.ఎస్‌యుజిల్లా ఉపాధ్యక్షులు అలువాల నరేష్, సహాయ కార్యదర్శి దండు వినయ్,రాష్ట్ర కమిటీ సభ్యులు హర్షవర్ధన్,పి.అనూష, నాయకులు రజిని,సౌమ్య, రాజు,కళ్యాణ్ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉద్యోగులు,ఉపాధ్యాయులు,సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన రంజిత్‌రెడ్డి

నెక్కొండ, మే 29, ప్రభాతవార్త

నెక్కొండలోని రామాలయం బీసీ కాలనీకి చెందిన మహమ్మద్ షహనా షరీఫ్ పుత్రిక అయోషా నూతన పుష్పలంకరణ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్‌లు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. వీరితో పాటు చల్ల శ్రీపాల్ రెడ్డి,జిల్లా ప్రధాన



కార్యదర్శి కుసుమ చేన్నకేశవులు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, ఉపసర్పంచ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం శ్రావణి ప్రశాంత్,వార్డు సభ్యులు మహ్మద్ అమీర్,యూత్ నాయకులు,చీనూరి కార్తీక్,సింగం శ్రీకాంత్,మహ్మద్ రజీయ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.




# టిఆర్ఎస్ పార్టీ జెండా పండుగను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

నర్సంపేట,మే 29,ప్రభాతవార్త




టిఆర్ఎస్ పార్టీ జెండా పండుగను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తడిగొప్పుల మల్లేష్ అన్నారు.శుక్రవారం తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు టిఆర్ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ తడిగొప్పుల మల్లేష్ జెండా గద్దెలకు సంబంధించి పర్మిషన్ కొరకై నర్సంపేట మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్‌ని కలిసి వినతి పత్రం అందించారు.నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో జెండా గద్దెల నిర్మాణం రానున్న రోజుల్లో పూర్తి చేసి త్వరలోనే మండల కేంద్రలలో,అనంతరం గ్రామ పంచాయతీల పరిధిలలో కూడా జెండా గద్దెల నిర్మాణం పూర్తి చేయాలని దృడ సంకల్పంతో ఉన్నామని త్వరలో రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో తమ పార్టీ నుండి పూర్తి స్థాయిలో అభ్యర్థులను ప్రకటిస్తామని,టిఆర్ఎస్ పార్టీ జెండా పండుగను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని మల్లేష్ తెలిపారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్

నెక్కొండ,మే 29,ప్రభాతవార్త



మండలంలోని ముదిగొండ గ్రామ బిఆర్ఎస్ నాయకులు చెవ్వా సంపత్ మమత గార్ల కూతురు నవ్య శ్రీ సారి ఫంక్షన్ కార్యక్రమానికి మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్,నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరన్న,కొమ్ము రమేష్ యాదవ్,మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, మండల నాయకులు బొల్లెబోయిన విరస్వామి,గ్రామ సర్పంచ్ పున్నం రంగారెడ్డి, విజయ వీరునాయక్, కోర్లపాటి ప్రభాకర్,అశోక్,మాజీ సర్పంచ్ వీరు నాయక్,ఉప సర్పంచ్ కావటి కుమార్,మాజీ ఉప సర్పంచ్ అశోక్,కారింగుల సురేష్,వీరస్వామి, సీతారాంపురం గ్రామ పార్టీ అధ్యక్షులు చెవ్వా రాజ్ కుమార్,తిప్పాని సుభాష్ పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య భవనానికి భూమిపూజ

చెన్నారావుపేట, మే 29, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో మహిళా సమాఖ్య భవనానికి శుక్రవారం భూమిపూజ చేపట్టారు. ఇటీవలే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో భవన నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరి అయ్యాయి. సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్, ఉపసర్పంచ్ కక్కెర్ల రజితల భూమిపూజ చేపట్టారు. మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నిధులు మంజూరి చేయడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

# -ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణి.



గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామి పనులను వారు పరిశీలించారు. కూలీలు ఎండ తీవ్రతతో ఇబ్బంది పడుతున్నందున తమవంతుగా వారికి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యలో మజ్జిగ ప్యాకెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఉదయ్‌కుమార్, వీవో అధ్యక్షురాలు ముత్యం సరస్వతి, సీఏ మహేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పులిచేరు రాజేందర్, స్థానికులు తూటి రాణి, మల్లయ్య, కోరె ప్రమీల కరెడ్ల అనూష, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎండల తీవ్రత పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరిక**

**రాబోయే మూడు రోజులు అధిక ఉష్ణోగ్రతలు**

**మధ్యాహ్నం వేళల్లో బయటకు రావొద్దు**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రత పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం ప్రకటనలో సూచించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా తీవ్రమైన వేడిగాలులు, ఎండలు నమోదవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నిన్న జిల్లాలో అత్యధికంగా 46.2!!సీ గరిష్ట ఉష్ణోగ్రత నమోదైందని కలెక్టర్ వెల్లడించారు. వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికల ప్రకారం రాబోయే మూడు రోజుల పాటు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున, ప్రజలు స్వీయ జాగ్రత్తలు పాటించాలని కోరారు. మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లడం తగ్గించాలి. శరీరంలో నీటి శాతం తగ్గకుండా ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ద్రవాలను నిరంతరం తీసుకోవాలి. ఎండ వేడి నుంచి రక్షణ పొందేందుకు తేలికపాటి, కాటన్ (ఖద్దరు) వస్త్రాలను ధరించాలి. బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీలు ధరించడం మంచిది. వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు ఎండల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని మరియు వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలన్నారు. ఎండ తీవ్రత వల్ల తలనొప్పి, తీవ్ర అలసట,



వాంతులు, కళ్లు తిరగడం వంటి వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే నిరక్ష్యం చేయవద్దన్నారు. వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి వైద్య సేవలు పొందాలన్నారు. జిల్లాలో వేడి వాతావరణం, వడదెబ్బ బాధితుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున వైద్యాధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తగినన్ని ఒఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు మరియు వైద్య సదుపాయాలను సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. ప్రజలంతా అధికారుల సూచనలను పాటిస్తూ, ఎండల బారిన పడకుండా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ రాహుల్ శర్మ విజ్ఞప్తి చేశారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## కాళేశ్వరం ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్న అఘోరీ

మహాదేవపూర్, మే 29, ప్రభాతవార్త



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని ప్రసిద్ధ ఇంద్రాణి కాళీ కాలభైరవ శక్తిపీఠ నిర్వాహకులు, కాలభైరవ ఉపాసకులు అయిన రామకృష్ణ అఘోరి శుక్రవారం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయానికి చేరుకోగానే అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం రామకృష్ణ అఘోరి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కాలభైరవ ఉపాసనలో భాగంగా లోకకల్యాణార్థం, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ఆయన ఈ ప్రత్యేక పూజలు చేసినట్లు భక్తులు తెలిపారు. అఘోరీ రామకృష్ణ కాళేశ్వరం రావడంతో ఆలయ పరిసరాల్లో భక్తుల కోలాహలం నెలకొంది. ఆయనను దర్శించుకునేందుకు, ఆశీస్సులు తీసుకునేందుకు స్థానిక భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ అధికారులు ఆయనకు తీర్థప్రసాదాలు అందించి, శేషవస్త్రంతో సత్కరించారు.

## త్రివేణి సంగమంలో భక్తుల జనసంద్రం

**ముగింపునకు చేరువలో అంత్య పుష్కరాలు**

**తొమ్మిదవ రోజు సరస్వతి ఘాట్‌కు పోటెత్తిన ఆరు రాష్ట్రాల భక్తులు**

మహాదేవపూర్, మే 29, ప్రభాతవార్త



త్రివేణి సంగమ తీరం భక్తుల రాకతో పూర్తిగా జనసంద్రంగా మారింది. పవిత్ర అంత్య పుష్కరాల వేడుకలు తొమ్మిదవ రోజుకు చేరుకోవడంతో పుణ్యస్నానాలు ఆచరించేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి, ముఖ్యంగా ఆరు రాష్ట్రాల నుండి తరలివచ్చిన లక్షలాది మంది భక్తులతో ఘాట్లన్నీ కిక్కిరిసిపోయాయి. పుష్కరాల్లో అత్యంత పవిత్రమైనదిగా భావించే సరస్వతి ఘాట్ వద్ద భక్తుల రద్దీ పీఠభూమికి చేరింది. తెల్లవారుజాము నుంచే భక్తులు నదీ తీరానికి చేరుకుని సాంప్రదాయబద్ధంగా పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. పితృదేవతలకు పిండప్రదానాలు, తర్పణాలు వదిలేందుకు భక్తులు వరుస కట్టారు. గంగా, యమునా, సరస్వతి నదుల త్రివేణి సంగమ క్షేత్రం ఆధ్యాత్మిక మంత్రోచ్చారణలతో మార్మోగుతోంది. నదీ స్నానాలు పూర్తి చేసుకున్న భక్తులు సమీపంలోని ప్రధాన ఆలయ దర్శనానికి పోటెత్తుతున్నారు. దీంతో ఆలయ ప్రాంగణాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఉచిత దర్శనం, ప్రత్యేక దర్శనం లైన్లలో భక్తులు గంటల తరబడి వేచి ఉండి స్వామివారిని దర్శించుకుంటున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తాగునీరు, నీడ కొరత లేకుండా చర్యలు చేపట్టారు. అంత్య పుష్కరాలు ముగింపు దశకు వస్తుండటంతో రాబోయే మూడు రోజుల్లో భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## జూన్ 2న ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

**భద్రకాళి అమ్మవారికి ముడుపు**

**కట్టిన కండక్టర్ ఐక్యవేదిక నాయకులు**

మే 29, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్ :



ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసి అపాయింట్ డే ప్రకటించాలని కోరుతూ కండక్టర్ ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు శుక్రవారం భద్రకాళి అమ్మవారికి ముడుపు కట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం జూన్ 2న ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు రంజిత్ యాదవ్, యుగంధర్, ఆనంద్ రెడ్డి, ప్రభావతి, రజిత, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అడ్డాలు ఈకార్యాలలు!

నడికూడ,మే 29(ప్రభత వార్త ):

తెలంగాణను అవినీతి రహితంగా తీర్చిదిద్దుతాం.. ప్రభుత్వ కార్యాలయానికి వచ్చే ప్రజానీకానికి పారదర్శకంగా సేవలు అందించేలా చర్యలు తీసుకుంటాం..' అంటూ ప్రకటించిన కాంగ్రెస్ రెండు సంవత్సరాల ఐదు నెలలు పాలనలో అవినీతి జలగలు ప్రజల్ని పట్టి పీడిస్తున్నాయి. రాష్ట్ర ఖజానాపై మోయలేని భారం పడుతున్నప్పటికీ వేలాది రూపాయల వేతనాలు పొందుతున్న కొందరు ఉద్యోగులు తమ వంకర బుద్ధిని వీడడం లేదు. జిల్లాస్థాయి దగ్గర్నుంచి కిందిస్థాయి అధికారులు, సిబ్బంది వరకు లంచం పుచ్చుకోనిదే పూటగడవని పరిస్థితి. ఈ విషయంలో నడికూడ, దామెర,మండలాలకు మినహాయింపేమీ లేదు.

**అవినీతికి ఆనవాళ్లుగా..**

మండలంలో ప్రజలతో నేరుగా సంబంధమున్న గవర్నమెంట్ ఆఫీసుల్లో అవినీతి మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతోంది. మైనింగ్, ఆరోగ్య, రెవెన్యూ, విద్యుత్, రిజిస్ట్రేషన్స్, పోలీసు, పంచాయతీరాజ్, ఇరిగేషన్,సంక్షేమ విభాగాలు తదితర శాఖల్లో అవినీతి పెచ్చుమీరింది. వీటితోపాటు విద్య, వైద్యం, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించే శాఖల్లో సైతం అవినీతి వేళ్లూనుకుని పోయింది. ఒక్కోదానికి ఒక్కో రేటును ఫిక్స్‌చేసి డబ్బులు వసూలు చేస్తున్నారు. అలా వచ్చిన అవినీతి సొమ్ము నుంచి ఆ శాఖకు సంబంధించిన ఉన్నతాధికారుల వరకు పర్సంటేజీలుగా పంచుకు తింటున్నట్లు బహిరంగంగానే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**వేతనాలు పెంచినా మారని తీరు..**

ఉద్యోగుల సంక్షేమం కోసం ఎవ్వరికీ ఇవ్వని రాయితీలు గత కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చింది. తెలంగాణ వచ్చీరాగానే ఇంక్రిమెంట్, వారి భార్యాపిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం హెల్త్‌కార్డులు ఇచ్చారు. 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారు. కానీ ఇప్పుడొచ్చిన ప్రభుత్వం అవినీతిని ప్రోత్సహిస్తుండడంతో అధికారులకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. దీంతో పనికోసం ప్రభుత్వ కార్యాలయాలకు వస్తున్న ప్రజలను లంచాల కోసం పీక్కుతింటూనే ఉన్నారు.

**లంచం అడిగితే ఒక్క ఫోన్ చేయండి..**

**వరంగల్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య**

అధికారులు లంచం అడిగితే ప్రజలు వెంటనే అవినీతి నిరోధక శాఖకు ఒక్క ఫోన్ చేస్తే చాలు స్పందిస్తాం. తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) టోల్ ఫ్రీ నెంబర్ 1064పై పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నాం. లంచం ఇవ్వవద్దు. లంచం తీసుకోవద్దు. అవినీతి అనేది దేశాభివృద్ధికి తీవ్ర ఆటంకం. అవినీతి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత. మరింత సమాచారం కోసం హైదరాబాద్‌లోని రాష్ట్ర ప్రధాన కార్యాలయం నెంబర్లు 9154388989, 0402325155 5, వాట్సప్ నెంబర్ 9440446106, ఈమెయిల్ dg!! acb!!telangana.gov.in వరంగల్ రేంజ్ కార్యాలయం నెంబర్లు9154388912, 08702577510, ను సంప్రదించవచ్చు



## కాళేశ్వర పుష్కరాలలో శ్వేతా ప్రసాద్ భక్తి సంగీత లహరి..!

**ఆధ్యాత్మిక భావనతో పరవశించిన పుష్కర ప్రాంగణం...**

**పరంపర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక వైభవం....**

**గాత్ర మాధుర్యంతో భక్తులను అలరించిన శ్వేతా ప్రసాద్ బృందం**

మహాదేవపూర్, మే 29, ప్రభాతవార్త



కాళేశ్వరం సరస్వతి అంత్య పుష్కరాలలో భక్తి సంగీత లహరి బృందం చే నిర్వహించబడింది కాళేశ్వరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలు సందర్భంగా, తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ సహకారంతో పరంపర ఫౌండేషన్ నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ప్రముఖ నేపథ్య గాయని శ్రీమతి శ్వేతా ప్రసాద్ తన సంగీత విభావరితో భక్తులను అలరించారు. ఆల్ ఇండియా రేడియో టాప్ గ్రేడ్ కళాకారిణిగా గుర్తింపు పొందిన శ్రీమతి శ్వేతా ప్రసాద్, సంగీత నాటక్ అకాడమీ పురస్కార గ్రహీతగా విశిష్ట సేవలు అందించారు. ఆమె ఇప్పటివరకు రెండు వేలకుపైగా భక్తి, జానపద, సినీ మరియు లలిత గీతాలను ఆలపించి సంగీత రంగంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు. ప్రముఖ సినీ నటుడు రక్తకన్నీరు నాగభూషణం గారి మనుమరాలు గా కూడా ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ సందర్భంగా ఆమె భక్తి గీతాలు, ఆధ్యాత్మిక కీర్తనలు, లలిత సంగీత గానాలతో పుష్కరాల ప్రాంగణాన్ని భక్తిమయంగా మార్చారు. ఆమె గాత్ర మాధుర్యం, భావవ్యక్తీకరణ, సంగీత నైపుణ్యం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్వర సహకారంగా కుమారి చిన్మయి, కుమారి హరి ప్రియ, కుమారి ప్రసిద్ధ, శ్రీ కౌశిక్ పాల్గొన్నారు. వాద్య సహకారంగా కీబోర్డ్‌పై శ్రీ సంతోష్, తబలాపై శ్రీ మోహన్, మృదంగంపై శ్రీ రేణుక ప్రసాద్, రిథమ్ ప్యాడ్‌పై శ్రీ వాచస్పతి తమ ప్రతిభను ప్రదర్శించారు. సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా నిర్వహిస్తున్న ఈ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తి, సంగీతం, సంస్కృతిని సమన్వయం చేస్తూ భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తున్నాయి.

# ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి**

**ప్రతి ఇంటికి బీఎల్వో చేరుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి**

**డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి అభ్యంతరాలు, క్లెయిమ్‌లపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలి**

**రాజకీయ పార్టీలతో నిరంతరం సమన్వయం కొనసాగించాలి**

**ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం, మే29, ప్రభాత వార్త:**
ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అంశంపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీజ, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ఇప్పటివరకు చేపట్టిన మ్యాపింగ్ వివరాలను మండలాల వారీగా పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షి స్తూ, లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకత తో పని చేయాలన్నారు. ఎస్ఐఆర్ లో భాగమైన మండలాలు, కార్పోరేషన్, మున్సిపాలిటీ సంబంధించి ప్రతి ఓటర్లను మ్యాపింగ్ చేసే విధంగా టార్గెట్ పెట్టుకొని వంద శాతానికి చేరుకోవాలన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నా రన్నారు. ఫారం6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలని, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు. ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఆన్‌లైన్ సేవల ద్వారా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చి, అనర్హులైన ఓటర్ల వివరాలను తొలగించే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్ ఎంట్రీలతొలగింపు జరుగుతుందని తెలిపారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తి స్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హమైన ఓటరుని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఒక కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చూడాలని, 1200 మంది ఓటర్ల సంఖ్య దాటితే కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి బీఎల్వో వద్ద ఎన్యుమరేటర్ ఫారాలు తగినంతగా అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ప్రతి బీఎల్వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, కొత్త క్లెయిమ్‌లు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించాలని, ఎటువంటి ఫిర్యాదును నిరక్ష ్యం చేయరాదని సూచించారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ జరుగుతుందని, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఎస్ఐఆర్ 2026 ప్రక్రియ నిర్వహణ, శిక్షణ, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులకు ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచి, దిశానిర్దేశం చేశారు. జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సహాయక ఎన్నికల నమోదు అధికారులు, బిఎల్ఓలు, సూపర్‌వైజర్‌లతో సహా ఎన్నికల అధికారులకు శిక్షణా కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసీ రాజేశ్వరీ, ఎలక్షన్ సూపరింటెండెంట్ రాజు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, అన్సరీ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తు చేయాలి

**నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి**

**గంజాయి హాట్ స్పాట్స్ లపై ప్రత్యేక నిఘా**

**మత్తు పదార్థాలు రవాణా చేసిన, సేవించిన కఠిన చర్యలు**

**నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



**కొత్తగూడెం క్రైమ్, మే 29 ప్రభాతవార్త**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో శుక్రవారం జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ... ప్రతీ కేసులో ఖ్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ఖ ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిరక్ష ్యంగా వ్యవహరిం చిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు రవాణా చేసే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజా యిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచిం చారు. అనుమానితులకు గంజాయి రాపిడ్ కిట్‌ల ద్వారా పరీక్షలు నిర్వహిం చాలని దానిలో పాజిటివ్ వచ్చినట్లయితే చర్యలు తీసుకోవాల్సిం దిగా సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. సైబర్ నేరాల్లో నగదును కోల్పోయిన బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. డయల్ 100 నకు ఫోన్ రాగానే త్వరితగతిన స్పందించి బాధితులకు అండగా నిలబడాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధి కారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపు తూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# మొక్కజొన్న లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాలు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 29**
మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని సాయిరాం తండా సమీపంలో ఉన్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా కేంద్రంలో నిల్వ చేసిన మొక్కజొన్న బస్తాలను పరిశీలించారు. గత రాత్రి కురిసిన వర్షాల కారణంగా కేంద్రంలో మొక్కజొన్న నిల్వలు తడిసాయా అనే అంశంపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లతో పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టడంతో ఎటువంటి నష్టం జరగలేదని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కేంద్రంలో నిల్వ ఉంచిన మొక్కజొన్న నిల్వలను, నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో 3,600 మొక్కజొన్న బస్తాలు ఉన్నాయని, ఈరోజే మొత్తం లోడింగ్ ప్రక్రియ పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

నిన్న ఎన్ని లారీలు లోడింగ్ చేశారు, ఇప్పటివరకు ఎంత పరిమాణంలో మొక్కజొన్నను గోదాములకు తరలించారు అనే వివరాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు సుమారు 28 వేల బస్తాలను గోదాములకు తరలించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, ఎంపీవో తులసీరామ్, కొనుగోలు కేంద్రం అధికారులు, సంబంధిత శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలో ఏర్పాటుకు సహకరించాలి

### ఎస్సై బానోత్ వెంకన్న

నర్సింహులపేట,మే29 ప్రభాతవార్త

నేరాల నియంత్రినకు ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని నర్సింహులపేట ఎస్సై బానోతు వెంకన్న



అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దనాగారం స్టేజి గ్రామ పంచాయతీలో 2, భీమ్లా తండాలో2, ముంగిమడుగులో1, సీసీ కెమెరాలను స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మారుతున్న కాలానుగుణంగా ఆధునిక సాంకేతికత సీసీ కెమెరాలు అందుబాటులోకి వస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో నేరాలను నియంత్రించేందుకే, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణం కల్పించడం కొరకే సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని తెలిపారు. సహకరించిన దాతలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు భూక్య సోనీ, పల్లెల రాణి, దొంతు శారద, బానోతు బద్రు, గుగులోత్ రవి, దేవిలాల్, హరిలాల్, సప్పిడి వెంకట్ రెడ్డి, బాణాల ప్రవీణ్ ఉన్నారు.

## రైతులకు యూనియన్ బ్యాంక్ చేయూత

### మహబూబాబాద్ జిల్లాలో 300 పవర్ స్ప్రేయర్ల పంపిణీ

నెల్లికుదురు మే 29 ప్రభాతవార్త :

రైతుల అభివృద్ధికి తోడ్పడే లక్ష ్యంతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా నెల్లికుదురు మండల కేంద్రంలో 300 మంది రైతులకు ఫోర్ స్ట్రోక్ పవర్ స్ప్రేయర్లను పంపిణీ చేసింది. శుక్రవారం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పరికరాలను రైతులకు అందిస్తూ యూనియన్ బ్యాంక్ చేపడుతున్న సేవలను అభినందించారు. ముఖ్యంగా గిరిజన, గ్రామీణ ప్రాంత రైతులకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఆధునిక పరికరాల వినియోగంతో వ్యవసాయ పనుల్లో సామర్థ్యం పెరిగి రైతులపై శ్రమభారం తగ్గుతుందని తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ బైజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ సీఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి బ్యాంక్ కట్టుబడి ఉందన్నారు. పవర్ స్ప్రేయర్ల పంపిణీ ద్వారా రైతులు ఆధునిక వ్యవసాయ విధానాలను అవలంబించడంతో పాటు శ్రమ తగ్గి పంట దిగుబడులు పెరిగి ఆదాయం మెరుగుపడుతుందని అన్నారు ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, సాగు ఖర్చులను తగ్గించడం, వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష ్యమని అధికారులు తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో యూనియన్ బ్యాంక్ ప్రస్తుతం తొమ్మిది శాఖల ద్వారా బ్యాంకింగ్ సేవలను అందిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పులి వెంకన్న, వరంగల్ రీజినల్ హెడ్ జి. కమలాకర్, జిల్లా వ్యవసాయ అధికారి సరిత, తహసిల్దార్ చందా నరేష్, ఎంపీడీవో సింగారపు కుమార్, వ్యవసాయ అధికారి మహేందర్, బ్యాంకు అధికారులు, రైతులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.




## రైతులు సబ్సిడీ పథకాలను వినియోగించుకోవాలి

నెల్లికుదురు మే 29 ప్రభాతవార్త :

రైతులు ప్రభుత్వ సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్ రైతులకు సూచించారు శుక్రవారం మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లిలో



ఖిఎఫర్ట్‌ఖి సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాల అనుసంధాన కార్యక్రమంలో భాగంగా ఉద్యానవన శాఖ సహకారంతో రైతులకు ఉచితంగా వెజిటేబుల్ మినీ కిట్స్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉద్యానవన ఈ ఓ యాదగిరి, స్థానిక సర్పంచ్ యాకాంతం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు ప్రతి ఒక్క రైతు ప్రస్తుత పరిస్థితుల్లో పంట మార్పిడిల ద్వారా అధిక దిగుబడులను సాధించి వ్యవసాయ రంగంలో నూతన మార్పులకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందని తెలియజేశారు రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి ఒక్క పథకాన్ని క్షేత్రస్థాయిలోని ప్రతి ఒక్క లబ్ధిదారునికి చేరవేయాలనే సంకల్పం తో అధికారులు పనిచేస్తున్నారని అందులో భాగంగానే జిల్లా ఉద్యానవన శాఖ సహకారంతో రైతులకు ఉచితంగా కూరగాయల విత్తనాల పంపిణీ కార్యక్రమం చేపట్టనా్నరు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎర్ర రవి, వార్డు సభ్యులు బొల్లి మురళి, బొమ్మన బోయిన స్వరూప, జెల్ల పరశురాములు, పిడుగు అనంత లక్షి ్మ, సంస్థ ప్రతినిధులు వంగాల రవీందర్ గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఏర్పాటు కొరకు వినతి

నెల్లికుదురు మే 29 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో ఏకైక భారతీయ స్టేట్ బ్యాంక్ ఉండడంతో రైతాంగం, గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే యూనియన్ బ్యాంకు ఏర్పాటు చేయాలని శుక్రవారం మండల కేంద్రానికి



వచ్చిన ఆ బ్యాంకు జనరల్ మేనేజర్ బైజ్ నాథ్ సింగ్ కు నెల్లికుదురు మండల బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు నల్లని పాపారావు, మదన్ లాల్ చందు రాజు యాదవ్, తోట రమేష్ ముదిరాజ్, రాస యాకిరెడ్డి మాట్లాడుతూ అత్యధిక జనాభా గలిగిన ఒకేఒక్క ఎస్ బి ఐ బ్యాంకు ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని యూనియన్ బ్యాంక్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజల కష్టాలు తీరుతాయని జి ఎంకు విజ్ఞప్తి చేశారు. యూనియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే బ్యాంకు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధవత్ సురేష్ నాయక్, సలుగు ప్రవీణ్, తాళ్లపల్లి సాగర్, సుందర్, తోట సురేష్, రొయ్యల చంటి యూగేందర్ నాయక్, శ్రీకాంత్ తో పాటు తదితరులు ఉన్నారు.

# తొర్రూరు వార్త

## ఇనుగుర్తి గ్రామ పంచాయతీలో డీఎల్‌పీఓ ఆకస్మిక తనిఖీ

### పనుల్లో పారదర్శకత పాటించాలని అధికారులకు దిశానిర్దేశం

ఇనుగుర్తి, మే 29, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన ఇనుగుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని శుక్రవారం డీఎల్‌పీఓ స్వరూప, ఎంపీడీఓ పార్థసారథితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పంచాయతీ పరిధిలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల తీరును, 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, నిధుల విడుదల, పనుల్లో జరుగుతున్న జాప్యం తదితర కీలక



అంశాలపై ఆరా తీశారు. అనంతరం పంచాయతీలోని పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు, నిధుల లెక్కలను సరిచూసుకున్నారు. అనంతరం సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, పంచాయతీ కార్యదర్శి విజయలక్షి ్మతో ప్రత్యేకంగా సమావేశమై గ్రామ అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా డీఎల్‌పీఓ స్వరూప మాట్లాడుతూ.. గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పథకాల అమలులో లబ్ధిదారులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రతి పనిలోనూ పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్తూరి యాదగిరి, వార్డు సభ్యులు వేముల శ్రీనివాస్, గోపందాస్ కృష్ణ, దేవులపల్లి వెంకన్న, గుండ్రపల్లి రమ, ఎండీ నూర్జహాన్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నారోగ్యంతో ఉన్న బోగి.లింగయ్య ని పరామర్శించిన జంగా.రాఘవ రెడ్డి

కాజీపేట్ మండల్ మే29(ప్రభాతవార్త)

అనారోగ్యంతో బాధపడుతున్న మడికొండ చెందిన బోగి.లింగయ్య ని జంగా.రాఘవ రెడ్డి శుక్రవారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. లింగయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు, ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షి ంచారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ అవసరమైన సహాయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



## అన్నదాతలకు అండగా.. ఉచిత స్ప్రే పంపుల పంపిణీ

ఇనుగుర్తి, మే 29, ప్రభాతవార్త:

వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన అన్నదాతలకు వ్యవసాయ పెట్టుబడి భారాన్ని తగ్గించి, వారికి అండగా నిలిచే ఉద్దేశంతో ప్రజాప్రతినిధులు ముందుకొచ్చారు. ఇందులో భాగంగా ఇనుగుర్తి మండల పరిధిలోని చీన్యా తండా గ్రామ పంచాయతీలో శుక్రవారం పలువురు రైతులకు ఉచితంగా వ్యవసాయ స్ప్రే పంపులను పంపిణీ చేశారు. జాతీయ ఎస్టీ కమిటీ సభ్యులు హుస్సేన్ నాయక్ అందించిన ప్రత్యేక సహకారంతో, గ్రామ ఉపసర్పంచ్ గుగులోత్ కవితా సురేందర్ తన చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంటలకు ఆశించే చీడపీడల నివారణకు ఈ స్ప్రే పంపులు రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకునే ఈ చిరు సాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉచితంగా స్ప్రే పంపులు అందుకున్న లబ్ధిదారులైన రైతులు గుగులోతు రవి, గుగులోతు రాంజీ, గుగులోతు దేవేందర్, భూక్య కిషన్ తదితరులు పాల్గొని తమకు సహకారం అందించిన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## మంత్రిని కలిసిన పంచాయతి ఉద్యోగులు

గూడూరు, మే 29, ప్రభాతవార్త

తెలంగాణ గ్రామపంచాయతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘ ప్రతినిధులు శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ధనసరి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలలో పని



చేస్తున్న కారోబార్లు, బిల్ కలెక్టర్ల సమస్యలపై మంత్రితో చర్చించినట్లు కారోబార్ల సంఘం మండల అధ్యక్షుడు బాషబోయిన అయిలయ్య తెలిపారు. కారోబార్లు, బిల్ కలెక్టర్లకు జిఒ నం.51 నుండి మినహాయింపు ఇవ్వాలని, ప్రతినెల 1న వేతనాలు చెల్లించాలని కోరినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతి ఉద్యోగులకు ప్రతి నెల 1ననే వేతనాలు చెల్లించాలని సిఎం జారీ చేసిన ఆదేశాల పట్ల తమ సంఘం హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపినట్లు తెలిపారు. కాగా కారోబార్ల సంఘం చేసిన వినతి మేరకు మంత్రి సానుకూలంగా స్పందించి ఆ దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అయిలయ్య తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో సంఘ ప్రతినిధులు పిల్లి రవి, శ్రీధర్, సురేందర్, నాగరాజు, కట్టయ్య, నర్సయ్య ఉన్నారని తెలిపారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

గూడూరు, మే 29, ప్రభాతవార్త

రైతుల నుండి నేరుగా ధాన్యం, మక్కలు కొన్న ప్రభుత్వం అంతే వేగంతో రైతులకు డబ్బులు వారి ఖాతాల్లో జమచేస్తున్నందుకు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేసారు. ఈమేరకు పార్టీ జిల్లా నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈమేరకు మండలంలోని బ్రాహ్మణపల్లి, ఏపూరు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో సతీష్‌గౌడ్ మాట్లాడుతూ



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, సిఎం రేవంత్‌రెడ్డి రైతు సంక్షేమం కొరకు కట్టుబడి పనిచేస్తున్నారన్నారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని, కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్షేత్రస్థాయిలో అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నారన్నారు. దీనిని జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని, వారి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ కూడా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజా సమస్యలపై స్పందిస్తున్న తీరు పట్ల కూడా హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూనెం యాకయ్య, రామన్న, మధు, శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

గూడూరు, మే 29, ప్రభాతవార్త

మండలంలోని రాములుతండాకు చెందిన తేజావత్ నరేష్‌కు మంజూరైన సిఎం సహాయనిధి ఆర్థిక సహాయ చెక్కును మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ శుక్రవారం ఆయనకు అందజేసారు. మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్ సహకారంతో సిఎం సహాయనిధి నుండి నరేష్‌కు రూ. 48.50 వేల ఆర్థికసహాయం మంజూరు చేయించడం జరిగిందని రమేష్‌నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివకృష్ణ, రాములుతండా వాసులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు హుసేన్‌నాయక్ పరామర్శ

గూడూరు, మే 29, ప్రభాతవార్త

మండలంలో వివిధ కారణాల నేపథ్యంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు



హుసేన్‌నాయక్ శుక్రవారం పరామర్శించారు. తన స్వగ్రామమైన మచ్చర్లకు చెందిన చుంచ స్వప్న, మట్టపల్లి కళింగరావులు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన హుసేన్‌నాయక్ మృతుల చిత్రపటాల వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అదేవిధంగా గూడూరులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తన ఎస్ఎస్‌సి క్లాస్‌మెట్ తంగళ్లపల్లి వెంకన్న కుటుంబ సభ్యులను కూడా హుసేన్‌నాయక్ పరామర్శించారు. ఆయన వెంట స్థానిక బిజెపి నాయకులు పలువురు పాల్గొన్నారు.

## పిచ్చికుక్క కరిచి గాయాలు

గూడూరు, మే 29, ప్రభాతవార్త



పిచ్చికుక్క కరిచి పలువురికి గాయాలైన సంఘటన మండలంలోని తీగలవేణి, లక్ష్మీపురం గ్రామాల్లో శుక్రవారం జరిగింది. వీధుల్లో తిరుగుతూ పిచ్చికుక్క కనిపించిన వారిపైనల్లా దాడికి పాల్పడడంతో తీగలవేణి గ్రామంలో పర్వతగిరి నుండి బంధువుల ఇంటికి వచ్చిన ఓ వృద్ధుడితో పాటు భూక్య లక్ష్మి, ఉపేందర్‌లను పిచ్చికుక్క కాటుకు గురయ్యారు. లక్ష్మీపురంవైపు పరుగులు తీసిన కుక్క అక్కడ కూడా ముగ్గురిని కరవడంతో వారికి కూడా తీవ్రగాయాలయ్యాయి. వెంటనే వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేసారు. గ్రామంలో స్వైరవిహారం చేసి ఆరుగురిని కరిచిన పిచ్చికుక్కను చివరకు గ్రామస్తులు హతమార్చారు.

## మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే నాయిని

మే 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ మహా నగర పాలక సంస్థ – మెప్మా హనుమకొండ ఆధ్వర్యంలో బొక్కల గడ్డ లోని సిటిజన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మహిళా సమైక్య సంఘాల 16వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళా సమైక్య గ్రూపుల ద్వారా ఆదాయ మార్గాలు ఏర్పరుచుకుని కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకుంటున్న మహిళలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తోందన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రభుత్వం అనేక సంక్షేమ, ఆర్థికాభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం, సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి నూతన పథకం ప్రజలకు చేరాలంటే క్షేత్రస్థాయిలో పనిచేసే ఆర్పీలు, మహిళా సంఘాల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే అన్నారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా మహిళా సంఘాలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పార్టీలకు అతీతంగా ప్రజాసేవ చేస్తున్న మహిళా సంఘాలకు ఎల్లప్పుడూ మద్దతుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళా సమైక్యలకు స్థానిక ఎమ్మెల్యేగా అన్ని విధాలుగా అండగా ఉంటానని, వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ అజీజ్ ఖాన్, ఓబీసీ ఛైర్మన్ బొమ్మతి విక్రం, డివిజన్ అధ్యక్షులు శివాజీ, మెప్మా అధికారులు, కార్పొరేటర్లు మహిళా సంఘాల ప్రతినిధులు ఆర్పీలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.






## అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్న లాడ్జి నిర్వాహకుడు అరెస్ట్

### హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్

మే 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

హనుమకొండ బస్టాండ్‌కు ఎదురుగా ఉన్న అన్నపూర్ణ లాడ్జి నిర్వాహకుడు నాజర్ అనే వ్యక్తి గత కొంతకాలంగా అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని సమాచారం లభించింది అని, అతడు కొంతమంది మహిళలను తన పరిచయంలో ఉంచుకొని, వారిని హన్మకొండ బస్టాండ్



పరిసర ప్రాంతాల్లో నిలబెట్టి, అక్కడికి వచ్చే వ్యక్తులను ఆకర్షించేలా చేస్తున్నాడు అని అన్నారు. ఈ విధంగా ఆకర్షితులైన వ్యక్తులను తన లాడ్జికి తీసుకువచ్చి, వారి మధ్య డబ్బుల విషయమై ముందుగా ఒప్పందం జరిపించేవాడు. అనంతరం లాడ్జిలో గదులు ఇచ్చి, అనైతిక కార్యకలాపాలకు అనుమతిస్తున్నాడు. తరువాత, కస్టమర్ నుండి పెద్ద మొత్తం డబ్బును తీసుకొని, అందులో కొంత భాగం మహిళలకు ఇచ్చి, మిగతా మొత్తాన్ని తన వద్దే ఉంచుకుంటున్నాడు. ఈ విధంగా నాజర్ తన లాడ్జిని ఒక అక్రమ బ్రోతల్‌గా నడుపుతూ, ప్రజా నైతికతకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు కేంద్రంగా మార్చినట్లు సమాచారం అందడంతో అతడిని శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు మచ్చ శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ హనుమకొండ బస్ స్టాండ్ ప్రాంతంలోని ఇతర లాడ్జి నిర్వాహకులు తమ లాడ్జిలను అనైతిక కార్యకలాపాలకు వేదికగా ఉపయోగిస్తే, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. లాడ్జి లలో బస చేసే వ్యక్తుల పూర్తి వివరాలు నమోదు చేయడం, సరైన గుర్తింపు పత్రాలు తీసుకోవడం, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం వంటి బాధ్యతలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అదేవిధంగా, లాడ్జి ప్రాంగణంలో ఎలాంటి అక్రమ, లేదా అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కఠిన నిఘా ఉంచుతామని , నియమ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి లాడ్జిని సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ఎర్రటి ఎండలో స్వచ్ఛ సేవకులు...

**పుష్కర జన సంద్రంలో పంచాయతీ సిబ్బంది అపర భగీరథ ప్రత్నం...!**

**రెండు షిఫ్టుల్లో నిరంతర సమరం..**

**నీటిలోనూ, నేలపైనా...**

**అడుగడుగునా స్వచ్ఛత...!**

**సేవల వెనుక కనిపించని త్యాగం**



**కాళేశ్వరం(పలిమెల), మే 29, ప్రభాతవార్త**

కళ్ళు బైర్లు గమ్మే ఎండ... అడుగుతీసి అడుగు వేస్తే పాదాలు కాలే ఇసుక తిన్నెలు... లక్షలాది మంది భక్తుల రాకతో కిక్కిరిసిన పుష్కర ఘాట్లు... కానీ అక్కడ ఒక చిన్న కాగితం ముక్క గానీ, ప్లాస్టిక్ కవర్ గానీ కనిపించడానికి వీల్లేదు. ఎందుకంటే అక్కడ శ్రమిస్తోంది కేవలం కార్మికులు కాదు, భక్తుల ఆరోగ్యమే పరమావధిగా భావిస్తున్న 'స్వచ్ఛత సైనికులు'. కాళేశ్వరంలో జరుగుతున్న అత్యంత పవిత్రమైన సరస్వతి అంత్య పుష్కరాలలో తెరవెనుక ఉండి ఉత్సవాన్ని నడిపిస్తున్న అసలైన సూత్రధారులు మన పంచాయతీ రాజ్ సిబ్బంది.ఎండను లెక్కచేయక, అలసటను దరిచేరనీయక, అహోరాత్రులు వారు చేస్తున్న సేవలు పుష్కరాల విజయవంతంలో అత్యంత కీలకంగా మారాయి.రెండు షిఫ్టుల్లో నిరంతర సమరం..పుష్కర క్షేత్రం 24 గంటలూ భక్తులతో కళకళలాడుతోంది. దానికి తగ్గట్టుగానే పంచాయతీ రాజ్ యంత్రాంగం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ప్రతిరోజూ ఉదయం 6 గంటలకే మొదటి షిఫ్ట్ పారిశుధ్య పనులు ప్రారంభమవుతాయి. రాత్రి 10 గంటల వరకు రెండు షిఫ్టులలో సిబ్బంది అలసట లేకుండా పనిచేస్తున్నారు.సుమారు 300 మంది పారిశుధ్య కార్మికులు క్షేత్రస్థాయిలో నిరంతరం చెత్తను సేకరిస్తూ, ఊడుస్తూ, బ్లీచింగ్ చల్లుతూ అహర్నిశలు శ్రమిస్తున్నారు. సుమారుగా 80 మంది పంచాయతీ కార్యదర్శులు ప్రతి విభాగాన్ని, ప్రతి వీధిని పర్యవేక్షిస్తూ కార్మికులకు దిశా నిర్దేశం చేస్తున్నారు.మండల పంచాయతీ అధికారులు , మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డివిజినల్ పంచాయతి అధికారి, మరియు జిల్లా పంచాయతీ అధికారి క్షేత్రస్థాయిలోనే మొహరించి, క్షణం తీరిక లేకుండా పనులను సమన్వయం చేస్తున్నారు.నీటిలోనూ, నేలపైనా... అడుగడుగునా స్వచ్ఛ!...సాధారణంగా పండగల్లో రోడ్లు మాత్రమే ఊడుస్తారు. కానీ కాళేశ్వరం పుష్కరాల్లో పంచాయతీ సిబ్బంది సాహసమే చేస్తున్నారని చెప్పాలి. భక్తులు వదిలేసిన పాత బట్టలు, పూజా సామగ్రి నదిలో పేరుకుపోకుండా, ప్రమాదకరమైన గోదావరి త్రివేణి సంగమ నీటి ప్రవాహంలోకి సైతం దిగి సిబ్బంది వ్యర్థాలను తొలగిస్తున్నారు. భక్తుల ఆరోగ్యం పాడవకూడదనే ఏకైక లక్ష్యంతో నీటిని సైతం పవిత్రంగా ఉంచుతున్నారు. ప్రధాన ఘాట్, సరస్వతి ఘాట్ పరిసర ప్రాంతాలతో పాటు, కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ వీధులన్నింటినీ ఎప్పటికప్పుడు ఐస్క్రీం కప్పులు, ప్లాస్టిక్ బాటిళ్ల లేకుండా క్లీన్ చేస్తున్నారు. రహదారులు మరియు పార్కింగ్ స్థలాలు వాహనాల రాకతో దుమ్ము లేచే పార్కింగ్ ప్రదేశాలను, ప్రధాన రహదారులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నారు. రాత్రివేళల్లోనూ కొనసాగుతున్న సేవలు..పగలు మాత్రమే కాదు.. రాత్రి వేళల్లో కూడా పంచాయతీ సిబ్బంది సేవలు ఆగడం లేదు. వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ప్రధాన రహదారులకు ఇరువైపులా లైనింగ్ వేయడంతో పాటు వాటరింగ్ నిర్వహిస్తున్నారు. దుమ్ము రేగకుండా ప్రత్యేక ట్యాంకర్ల ద్వారా నీటిని చల్లుతూ భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నారు. పుష్కరాలకు వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతున్న కొద్దీ చెత్త పరిమాణం కూడా అధికమవుతుండటంతో చెత్త సేకరణకు ప్రత్యేక వాహనాలు, ట్రాక్టర్లు, డంపర్లు వినియోగిస్తున్నారు. ప్రతి గంటకోసారి చెత్తను తరలిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారు."ప్రజల ఆరోగ్యమే మా ముఖ్యం" కార్యదర్శుల సంకల్పం.."పుష్కరాలకు వచ్చిన భక్తులు ఆరోగ్యంగా తిరిగి వెళ్లాలి.. అదే మా లక్ష్యం" అని పంచాయతీ కార్యదర్శులు చెబుతున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసమే పనిచేస్తున్నామని వారు పేర్కొంటున్నారు. చాలామంది సిబ్బంది తగిన విశ్రాంతి కూడా లేకుండా గంటల తరబడి విధులు నిర్వహిస్తున్నప్పటికీ సేవా భావంతో పనిచేస్తున్నారు.కొంతమంది సిబ్బంది చెత్తను చేతులతోనే తొలగిస్తూ, డ్రైనేజీలను శుభ్రం చేస్తూ, మరుగుదొడ్ల పరిశుభ్రతను పర్యవేక్షిస్తూ నిరంతరం శ్రమిస్తున్నారు. కొందరు మహిళా సిబ్బంది కూడా పురుషులతో సమానంగా ఎండలో పనిచేస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.ప్రతి శాఖతో సమన్వయం....పంచాయతీరాజ్ శాఖతో పాటు వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖలతో సమన్వయం చేస్తూ అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ముఖ్యంగా అంటువ్యాధులు వ్యాపించకుండా బ్లీచింగ్, ఫాగింగ్ కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నారు.ప్రధాన ఘాట్ల వద్ద తాగునీటి సదుపాయం, తాత్కాలిక మరుగుదొడ్లు, చెత్త బుట్టలు ఏర్పాటు చేసి వాటి నిర్వహణపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతోంది. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని మోహరించారు.సేవల వెనుక కనిపించని త్యాగం....భక్తులు ప్రశాంతంగా పుష్కర స్నానాలు చేయగలుగుతున్నారంటే దాని వెనుక పంచాయతీ సిబ్బంది కష్టమే ప్రధాన కారణమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఉదయం నుంచి రాత్రివరకు చెమటోడ్చుతూ పనిచేస్తున్న ఈ సిబ్బంది సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయి.ఎండ తీవ్రత కారణంగా కొందరు సిబ్బంది అలసటకు గురవుతున్నప్పటికీ విధులను మాత్రం ఆపడం లేదు. కుటుంబాలకు దూరంగా ఉండి పుష్కర సేవల్లో నిమగ్నమవుతున్నారు. "పుష్కరాలు విజయవంతంగా ముగియడమే మా సంతోషం" అని పలువురు సిబ్బంది చెబుతున్నారు.మెరుగైన సదుపాయాల అవసరం....అయితే ఇంతటి సేవలు అందిస్తున్న పంచాయతీ సిబ్బందికి తగిన విశ్రాంతి గదులు, తాగునీటి సదుపాయం, ఆరోగ్య పరీక్షలు, భద్రతా పరికరాలు, గ్లౌజులు, మాస్కులు, ప్రత్యేక భత్యాలు కల్పించాలని సిబ్బంది కోరుతున్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా మధ్య మధ్యలో విశ్రాంతి కల్పిస్తే మరింత సమర్థంగా పనిచేయగలమని చెబుతున్నారు.పుష్కరాల విజయానికి వెన్నెముక...కాళేశ్వరం సరస్వతి అంత్య పుష్కరాలు విజయవంతంగా కొనసాగడంలో పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది పాత్ర కీలకంగా మారింది. భక్తుల ఆరోగ్యం, పరిశుభ్రత, గ్రామ సౌందర్యం కోసం తమ ఆరోగ్యాన్ని సైతం పణంగా పెట్టి సేవలందిస్తున్న ఈ సిబ్బంది నిజంగా అభినందనీయులు. పుష్కరాల వెనుక కనిపించని అసలైన యోధులు వీరేనని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.అభినందనలు వెల్లువ..పంచాయతీ సిబ్బంది చేస్తున్న సేవలపై భక్తులు, స్థానిక ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. భారీ జనసమ్మర్థం ఉన్నప్పటికీ గ్రామంలో పరిశుభ్రతను కాపాడటం చిన్న విషయం కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. అధికారులు కూడా సిబ్బంది పనితీరును అభినందిస్తూ అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**వారంలోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి**

**జిల్లా అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే గండ్ర**

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**





అకాల వర్షాల దృష్ట్యా ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.శుక్రవారం ఐడిఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్ల పై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి పౌర సరఫరాలు, రవాణా, వ్యవసాయ, సహకార, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో పాటు మిల్లర్లు, ట్రాన్స్ పోర్టు కాంట్రాక్టర్లు, పిఎసిఎస్ సీఈఓలు, ఏపిఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ మక్కల కొనుగోలులో రాష్ట్రంలో మన జిల్లా మొదటి స్థానంలో ఉన్నదని, అదే స్ఫూర్తితో ధాన్యం కొనుగోళ్లలో సైతం వేగం పెంచాలని సూచించారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారం కొనుగోలు కేంద్రాలలో రైతులకు తప్పనిసరిగా ట్రక్ షీట్ ఇవ్వాలని, ధాన్యం కాంటా జరిపిన వెంటనేట్యాబ్ ఎంట్రి కచ్చితంగా చేయాలని తెలిపారు.ఐరిస్ పద్ధతిని తొలగించి ఓటిపి ద్వారా ధాన్యం కొనుగోలు చేపట్టాలని రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలనిమరో వారంలోగా కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే రైతులకు ట్రక్ షీట్ ఇవ్వాలని ఆదేశించారు. ట్రక్ షీట్ ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలలో ఖచ్చితమైన లక్ష్యం ద్వారా ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని స్పష్టం చేశారు పిఎసిఎస్ సీఈఓలు, ఏపిఎంలు క్షేత్రస్థాయిలో పరిశీలించి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ప్రతి రోజు కచ్చితంగా 8 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు జరిగేలా చూడాలని ఆదేశించారు. లారీలు కొరత ఉంటే ట్రాక్టర్ల ద్వారా మిల్లులకు తరలించాలని అకాల వర్షాలు వల్ల ధాన్యం తడవకుండా ఎత్తైన ప్రదేశాలలో నిల్వ ఉంచాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాలు, సంస్థ రవాణా, డి ఆర్ డి ఓ, సహకార శాఖల అధికారులు, మిల్లర్లు పిఎసిఎస్ సీఈవోలు, ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.



# కాళేశ్వరంలో శారదా పీఠాధిపతుల పుణ్యస్నానాలు

**ముక్తీశ్వరునికి ప్రత్యేక పూజలు**

**మహాదేవపూర్, మే 29, ప్రభాతవార్త**

సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి, విశాఖపట్నం శారదా పీఠం ఉత్తర పీఠాధిపతి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివార్ల ఆధ్వర్యంలో సరస్వతి అంత్య పుష్కరాల వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పీఠాధిపతులు ఇద్దరూ కాళేశ్వరం క్షేత్రానికి చేరుకున్నారు. గోదావరి, ప్రాణహిత, అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతి నదుల కలయిక అయిన పవిత్ర త్రివేణి సంగమంలో మహాస్వామి వారు పుణ్యస్నానాలు ఆచరించారు. అంత్య పుష్కరాల రోజున నదీమతల్లికి ప్రత్యేక అర్ఘ్యప్రదానాలు, జల హారతులు సమర్పించారు. లోకకల్యాణం కోసమే ఈ పుష్కర స్నానాలు ఆచరించినట్లు పీఠం ప్రతినిధులు తెలిపారు. నదీ స్నానాల అనంతరం శారదా పీఠాధిపతులు కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయాన్ని సందర్శించారు. ఒకే పానవట్టంపై యమధర్మరాజు (కాళేశ్వరుడు), పరమశివుడు (ముక్తీశ్వరుడు) కొలువై ఉన్న ఈ విశిష్ట క్షేత్రంలో స్వామివార్లకు ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ గర్భగుడిలో మహాస్వామి వారు స్వయంగా కాళేశ్వర ముక్తీశ్వర స్వామివార్లకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చనలు జరిగారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివార్ల అనుగ్రహాన్ని, శారదా పీఠాధిపతుల ఆశీస్సులను అందుకున్నారు.